RNI
TEL TEL / 2023/ 84132

# అక్షర సవాల్
సామాన్యుడు ప్రశ్నించే గొంతుక

ప్రచురణ-వరంగల్ రంగారెడ్డి ఎడిటర్: బాదావత్ బాలాజి సంపుటి :03 సంచిక :289 04 జనవరి 2026 ఆదివారం పేజీలు -8 వెల రూ 5-00

## హాస్టల్ ని ఆకస్మిక తనిఖీ చేసిన తహసీల్దార్..



**వరంగల్ జనవరి 3 అక్షర సవాల్ :** ఖిలావరంగల్ మండలం మామునూర్ గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వేల్ఫేర్ హాస్టల్ ని మండల తహసీల్దార్ మహమ్మద్ ఇక్బాల్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల తో కలిసి భోజనం చేసారు. హాస్టల్ లో విద్యార్ధులకు కల్పిస్తున్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. భోజనం విషయంలో ఎలాంటి ఫిర్యాదులు ఉన్న తనకి నేరుగా తెలియజేయాలని విద్యార్థులకు తెలిపారు. హాస్టల్ వార్డెన్ తో మాట్లాడి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఎమ్మార్వో ఈ సందర్భంగా తెలిపారు.

రిపోర్టర్లు కావలెను
అక్షర సవాల్
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న 'అక్షర సవాల్'
మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో రిపోర్టర్లు కావాలి.
జిల్లాల వారిగా అనుభవజ్ఞులైన అడ్వర్టైజింగ్ మేనేజర్లు, ఆఫీసర్లు కావలెను
ఇంకెందుకు ఆలస్యం...
9347332442 నంబర్‌కు
వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

# జనవరిలోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్

**రాష్ట్ర ఎన్నికల సంఘం సర్కార్ ఏర్పాట్లపై సన్నద్ధం**
**వచ్చే నెల 3వ తేదీ నుంచి సీఎం జిల్లాల పర్యటన**
**ఎలక్షన్ క్యాంపెయిన్ చేయనున్న రేవంత్ రెడ్డి.**
**పార్టీ సింబల్ పై ఎన్నికలు కావడంతో కాంగ్రెస్ నేతలు అలర్ట్**
**త్వరలో పీసీసీ మీటింగ్**
**జిల్లా, నియోజకవర్గ ఇన్ ఛార్జీల నియామకం.**

**హైదరాబాద్:**రాష్ట్రంలో మరోసారి ఎన్ని కల నగారా మోగ నుంది. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగియగా..ఇక మున్సిపల్ ఎలక్షన్ రంగం సిద్ధమైంది. సంక్రాంతి తర్వాతే ఎప్పుడైనా షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉందని సమా చారం. అందుకు అను గుణంగా రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు ఎన్నికల సంఘం కసరత్తు వేగం చేసింది. మున్ని పల్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం చేయ నున్నారు. గతంలో మున్సిపాలిటీ ఎలక్షన్ ముఖ్యమంత్రులు ప్రచారం చేసిన చరిత్ర ఉండటంతో అదేవిధంగా ఇప్పుడు కూడా ప్రచారం చేయాలని నిర్ణయించారు. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి ఎన్నికల ప్రచారం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. దీనిలో భాగంగా పాల మూరు జిల్లా - మిగతా5లో



## ఇదే కాంగ్రెస్‌కు, బీఆర్ఎస్‌కు ఉన్న తేడా..



### ఉత్తమ్‌పై హరీశ్‌రావు ధ్వజం

**హైదరాబాద్ జనవరి 3:**;మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ఆడియో, వీడియో ప్రజెంటేషన్ నిర్వహిస్తే సభకు హాజరుకాబోమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాసిన లేఖ గుర్తుందా అని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా 30-03-2016 న మీరు స్పీకర్‌కు రాసి సంతకం పెట్టిన ఉత్తరం గుర్తుందా? అని నిలదీశారు. “అసెంబ్లీలో ఆడియో?విజువల్ ప్రెజెంటేషన్ నిర్వహిస్తే, అది భారత దేశ పార్లమెంట్ సంప్రదాయాలకు విరుద్ధం. అందుకే మేము సభకు హాజరుకాబోము.” అని నాడు టీపీసీసీ అధ్యక్షుడిగా లేఖ రాసి.. నేడు మంత్రి హోదాలో అసెంబ్లీ హాలులో ప్రజెంటేషన్‌కు సిద్ధపడటం.. మీ రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు.ఆ ఉత్తరంపై నేటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పద్మావతి సంతకాలు చేశారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనైతికత, ద్వంద్వ ప్రమాణాలను ఈ ఒక్క ఉత్తరం బట్టబయలు చేస్తుందని - మిగతా5లో




## మావోల్లో మిగిలింది 17 మందే: డీజీపీ

**హైదరాబాద్, జనవరి 3:** మావోయిస్టుల లొంగుబాటుకు సంబంధించి తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి కీలక వివరాలు వెల్లడించారు. శనివారం ప్రెస్‌మీట్‌ల్ మాట్లాడిన డీజీపీ.. గెరిల్లా ఆర్మీ ముఖ్య నాయకుడు బడ్సే సూక్కా అలియాస్ దేవాతో పాటు 17 మంది మావోయిస్టులు లొంగిపోయారని వెల్లడించారు. వీరితో పాటు.. తెలంగాణకు చెందిన రాజిరెడ్డి అతని భార్య ఇద్దరు కూడా లొంగిపోయారని తెలిపారు. హిడ్మా సొంత గ్రామానికి చెందిన వ్యక్తి దేవా అని.. ఎన్ఐఏ నుంచి దేవా పైన రూ. 75 లక్షల రివార్డ్ ఉందని చెప్పారు. ఆవులం సోమా, భేమే, సుశీల, వేముల రాజు, నందయ్య, మంకు, అండా ఇలా మొత్తం 20 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారని డీజీపీ వెల్లడించారు. లొంగిపోయిన వారిలో తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్ అడ్లూరి ఈశ్వరి ఉన్నారని తెలిపారు. 2ఎల్ఎంజీ, అమెరికన్ మేడ్ కోల్ట్ గన్, ఇజ్రాయెల్ మేడ్ టవర్ వేపన్, 8 ఏకే47 గన్స్, 8 ఎస్ఎల్ఆర్ వెపన్స్, 4 బ్యారెల్ గ్రానైడ్ లాంచర్స్ సమర్పించినట్లు డీజీపీ తెలిపారు. హెలికాప్టర్‌ను సైతం కూల్చివేసే హేమోనిషాన్ 19 సైతం మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ వెల్లడించారు. ఇక పీఎల్‌జీఏ బెటాలియన్‌లో - మిగతా5లో

# కేటీఆర్ ను పక్కన పెట్టినట్టేనా..?

**హైదరాబాద్, జనవరి 3**: తెలంగాణలో శీతాకాల అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యాయి.. తొలి రోజు సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యారు.. సంతకం పెట్టి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. శాసనసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా హరీష్ రావును నియమించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి కూడా డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా కేసీఆర్ అవకాశం కల్పించారు. శాసనమండలిలో భారత రాష్ట్ర సమితి తరపున డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా ఎల్ రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని నియమించారు.. విప్ గా దేశపతి శ్రీనివాస్ ను నియమించారు. భారత రాష్ట్ర సమితి తరపున ఫ్లోర్ లీడర్ గా మండలిలో సిరికొండ మధుసూదనాచారి కొనసాగుతారు.తాజా నియామకాలలో కెసిఆర్ తన కుమారుడు కేటీఆర్ ను ప్రస్తావించలేదు. పార్టీ వ్యవహారాలను కేటీఆర్ నిర్వహిస్తున్నప్పటికీ.. కెసిఆర్ ఆయన పనితీరు పట్ల అంత సుముఖంగా లేరని కొంతకాలంగా విమర్శలు వినిపిస్తున్నాయి. రాజకీయ విశ్లేషకులు



కూడా ఇదే మాట అంటున్నారు. గులాబీ పార్టీ పెద్దతో సన్నిహితంగా ఉండే కొంతమంది వ్యక్తులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కేటీఆర్ కంటే కూడా పార్టీని హరీష్ రావు సమర్థవంతంగా - - మిగతా5లో

# తెలంగాణలో తగ్గిన రిజిస్ట్రేషన్లు



**హైదరాబాద్, జనవరి 3:**తెలంగాణ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని ఆదుకోవడానికి మార్కెట్ విలువల పెంపును నిలిపివేసినా, ఆ రంగం ఇంకా గడ్డు పరిస్థితుల్లోనే ఉంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో (డిసెంబర్ వరకు) గత ఏడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్ల సంఖ్య సుమారు 50,000 తగ్గింది. గత ఏడాది 13 లక్షల డాక్యుమెంట్లు నమోదు కాగా... ఈసారి 12.50 లక్షలకే పరిమితమయ్యాయి. అయితే... రిజిస్ట్రేషన్లు తగ్గినా ఆదాయం రూ. 11,100 కోట్లకు పెరగడం విశేషం. హోమ్ లోన్ల కోసం రైతులు ఆస్తి విలువను ఎక్కువగా చూపడమే దీనికి కారణం. అయినప్పటికీ, ప్రభుత్వం నిర్దేశించుకున్న రూ. 19,100 కోట్ల వార్షిక ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడం ప్రస్తుతం అధికారులకు పెద్ద సవాలుగా మారింది.తెలంగాణ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని తిరిగి బలోపేతం చేసేందుకు మార్కెట్ విలువల సవరణను తాత్కాలికంగా నిలిపివేయడం.. బిల్డర్లలో మనోధైర్యాన్ని నింపేలా సానుకూల నిర్ణయాలు తీసుకోవడం వంటి అనేక చర్యలు చేపట్టింది. అయినప్పటికీ.. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం ఇంకా సంక్షోభం నుండి పూర్తిగా బయటపడలేదని రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ డిపార్ట్ మెంట్ తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో (డిసెంబర్ వరకు) ఆస్తుల రిజిస్ట్రేషన్ల సంఖ్య ఆందోళనకరంగా - మిగతా5లో



## ఒక్క నీటి చుక్కనూ వదలం...

మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, జనవరి 3:** తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదీ జలాల విషయంలో గొప్పగా చేశామంటూ బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోందని విమర్శించారు. కృష్ణా నదీ జలాల్లో ఒక్క నీటి చుక్క కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ హక్కులను కాపాడటంలో ఎక్కడా రాజీపడబోమని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే కృష్ణా జలాలపై తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి ఆరోపించారు. తెలంగాణకు - మిగతా5లో

# మున్సిపల్స్ లో కాంగ్రెస్ పాచికలు

**హైదరాబాద్, జనవరి 3:** ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ దుమ్మురేపింది. కనివిని ఎరుగని స్థాయిలో స్థానాలను సంపాదించి సరికొత్త రికార్డు సృష్టించింది. వాస్తవానికి గులాబీ పార్టీ గట్టి పోటీ ఇస్తుంది అనుకున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితి కనిపించలేదు. సొంత మీడియాలో డబ్బాలు కొట్టుకున్నప్పటికీ.. గులాబీ పార్టీ చెప్పుకునే స్థాయిలో మాత్రమే స్థానాలను సంపాదించుకుంది. పార్లమెంటు ఎన్నికల్లో 0 స్థానాలకు పరిమితమైన ఆ పార్టీ.. పంచాయతీ ఎన్నికల్లో కాస్త బెటర్ పెర్ఫార్మన్స్ కనపరిచింది.పంచాయతీ ఎన్నికల్లో సాధించిన ఉత్సాహం నేపథ్యంలో.. ఇప్పుడు ప్రభుత్వం పురపాలక ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో మొత్తం 117 మున్సిపాలిటీలు.. ఆరు కార్పొరేషన్లలో ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా జనవరి ఐదున మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అన్ని పార్టీల నాయకులతో సమావేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. పదవ తేదీన వార్డుల వారీగా ఓటర్ల జాబితా ప్రదర్శించనుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం



ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,996 వార్డుల ఓటర్ల జాబితా ఎన్నికల సంఘానికి చేరుకుంది. అంతేకాదు మంగళవారం మున్సిపాలిటీల వారిగా పోలీస్ స్టేషన్ల పేర్లను కూడా ప్రకటించింది. జనవరి 1న వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ప్రకటించి.. ఆ తర్వాత అభ్యంతరాలు స్వీకరిస్తుంది.2019 మున్సిపల్ ఆక్ట్ ప్రకారం ఎన్నికల నిర్వహించబోతున్నారు. 2025 అక్టోబర్ 1 నాటికి అసెంబ్లీ నియోజకవర్గం వారిగా నమోదు చేసిన ఓటర్ల జాబితాను అనుసరించి.. పురపాలకాలు, నగర పాలకాలలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేస్తున్నట్టు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇక గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చుట్టూ ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న 27 మున్సిపాలిటీలు.. ఇతర కార్పొరేషన్లు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనమయ్యాయి. దీంతో - మిగతా5లో

## సంపాదకీయం

# అమెరికా విశ్వసించదగ్గ దేశమేనా!

స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండే అమెరికాతో భారత్‌కు ఏనాడూ సన్నిహిత సంబంధాలు ఉన్నాయని చెప్పలేం. భారత్ రష్యాకు దగ్గరవడంతో కేవలం చైనాను కట్టడిచేసేందుకు ఒక పావుగా భారత్‌ను ఉపయోగించుకొనే ప్రయత్నం తప్ప భారతదేశ ప్రయోజనాలపట్ల ఆ దేశానికి ఏనాడూ ఆసక్తి లేదు. పైగా, వ్యూహాత్మక, రక్షణ అవసరాలరీత్యా పాకిస్థాన్‌తో అంటకాగుతూ వస్తుంది. మొదటిసారిగా, అణుపరీక్షల అనంతరం ఆంక్షలను సైతం లెక్కచేయకుండా కార్గిల్ యుద్ధం సందర్భంగా అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించి వాజపేయి ప్రభుత్వం అంతర్జాతీయంగా పాకిస్థాన్‌ను ఒంటరి చేయగలిగింది. అమెరికాతో వ్యూహాత్మక సంబంధాల పెంచుకునేందుకు మార్గం ఏర్పచింది. అయితే, మోడీ హయాంలో ఆ ప్రయత్నాలకు గండిపడిందా? అనే అనుమానం కలుగుతుంది. 2025లో జరిగిన పరిణామాలే అందుకు నిదర్శనం. దౌత్యపరంగా, వాణిజ్య ఒప్పందం విషయంలో ఓ విధంగా భారత్‌ను వణికించిందని చెప్పవచ్చు. ఒక విధంగా గతంలో మరే ప్రధాని ప్రయత్నించని విధంగా అమెరికా అధ్యక్షుడిగా వ్యక్తిగతంగా సాన్నిహిత్యం పెంచుకొనే ప్రయత్నం మోడీ చేశారు. ఆయనకు 'అత్యంత సన్నిహితుడు'గా ప్రచారం పొందిన డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టడంతో ఒక విధంగా ఆశావాదంగా ప్రారంభమైన ఈ సంవత్సరం చివరకు ట్రంప్ పేరు చెబితేనే భారతీయులు భయపడే స్థాయికి తీసుకెళ్లింది. 'కొందరి మాదిరిగా కాకుండా, ట్రంప్ నేతృత్వంలోని అమెరికా పరిపాలన గురించి మేము భయపడటం లేదు. ఇద్దరి మధ్య ఒకే విధమైన ఆసక్తులు అనేకం ఉన్నాయి' అంటూ విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ గత జనవరిలో ప్రకటించారు. అయితే, స్వయంగా జైశంకర్ అమెరికా పర్యటనకు వెళ్లి, ఐదు రోజులపాటు ప్రయత్నం చేసినా ట్రంప్ ప్రమాణస్వీకారంకు హాజరయ్యేందుకు ప్రధాని మోడీకి ఆహ్వానం సంపాదింపలేకపోయారు. అధికారంలోకి రాగానే ట్రంప్ ఏకపక్షంగా భారతీయ వస్తువులపై 25% సుంకాలు విధించడం ద్వారా భారతీయులను దిగ్భ్రాంతికి గురిచేశారు. మరి కొన్ని రోజులకే వాటిని 50 శాతంకు పెంచారు. ట్రంప్ సృష్టించిన తుఫాను మన తీరాలను తాకుతుందని మన విదేశాంగ కార్యాలయం ఏమాత్రం ఊహింపలేకపోయింది. ముఖ్యంగా పహల్గామ్ ఉగ్రవాదదాడి తర్వాత ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు భారతీయులను కలవరంకు గురిచేస్తున్నాయి. ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ రూపంలో కొత్తరూపం దాల్చిన మన పాత ప్రత్యర్థి పాకిస్తాన్‌ను ట్రంప్ దగ్గరకు తీస్తున్న తీరు నమ్మశక్యంగా లేకుండాపోయింది. పహల్గామ్‌కు భారతదేశం సైనికంగా ప్రతీకారం తీర్చుకోకముందే, మునీర్ ట్రంప్ కుటుంబ సంస్థతో భారీ లాభదాయకమైన క్రిప్టోకరెన్సీ ఒప్పందాన్ని తొందరగా కుదుర్చుకున్నాడు. దానితో ట్రంప్ వ్యాపార భాగస్వామి జాచరీ విట్‌కాఫ్ పాకిస్తాన్‌కు ఎగిరి గంతేసాడు. ఆ తరువాత ట్రంప్ మునీర్‌ను గౌరవ అతిథిగా వైట్ హౌస్ లో స్వాగతించడమే కాకూండా, తన గడ్డపై భారతదేశాన్ని నాశనం చేస్తున్నానని గొప్పలు చెప్పుకున్నప్పటికీ, పాకిస్తాన్‌ను చెత్త ట్రక్కుతో, భారత దేశాన్ని మెరిసే మెర్సిడెస్‌తో పోల్చినప్పుడు కూడా అమెరికా నిరసన వ్యక్తం చేయలేదు. ఇండో -పాకిస్తాన్ వివాదాన్ని ముగించినందుకు నోబెల్ శాంతి బహుమతికి ట్రంప్‌ను నామినేట్ చేస్తున్నట్లు ప్రకటించడం ద్వారా ఆయన హృదయాన్ని మునీర్ నిశ్చయంగా గెలుచుకున్నారు. పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా భారత దౌత్యపరమైన ప్రతిఘటన మీడియా సమావేశాలకు, ప్రకటనలకు మాత్రమే పరిమితమైపోయింది. అందుకు దీటుగా వ్యూహాత్మకంగా తిప్పికొట్టే ప్రయత్నం భారత్ చేయలేకపోయింది. అమెరికాలో ప్రధాని మోడీకి సన్నిహితంగా ఉన్న అనేకమంది బిలియనీర్లు, రాజకీయ-వ్యాపార ప్రముఖులు ఏవ్వరిని ఉపయోగించి ట్రంప్‌ను ప్రభావితం చేసే ప్రయత్నాలు జరగనేలేదు. మన రాయబారులు, దౌత్యప్రతినిధులు సైతం ట్రంప్ అంతర్గత వలయంలోకి ప్రవేశింపలేకపోతున్నారు. అందుకు విరుద్ధంగా, వైట్ హౌస్‌లో పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ సహచరుడు అరుదైన-భూమి ఖనిజాల పళ్ళెం పట్టుకుని వెళ్ళాడు. వాటిని అమెరికాకు అప్పగించే ప్రతిపాదన చేయడం ద్వారా తిరుగుబాటు ఎదుర్కొంటున్న బలూచిస్తాన్ ప్రాంతంకు అమెరికా సహాయం అందకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు . ఒకప్పుడు అమెరికాలో మన జాతీయ ప్రయోజనాలు కాపాడటంలో క్రియాశీలంగా వ్యవహరించిన ఎన్ఆర్ఐ ప్రముఖులు ట్రంప్ వలసదారులు లక్ష్యంగా చేసుకోవడంలో ఇప్పుడు మౌనం వహిస్తున్నారు. చివరకు వారు భారత దేశప్రయోజనాల గురించి మాట్లాడటమే కాకుండా, సెలవులలో అమెరికాలో విహారయాత్రకు వెళ్లినా తమ విషయాలను ఎక్కడ రద్దు చేస్తారో అనే భయంతో ఇల్లుదాటి బైటకు రావడం లేదు. అటువంటి అవకాశవాదులు భారత ప్రభుత్వం భుజానవేసుకొని, ప్రవాస భారతీయుల సమ్మేళనాలు అంటూ రాజమర్యాదలు చేస్తుండటం సిగ్గుచేటుగా భావించాలి. ంశ్రీబనీ ఖీవజీట – కోటి ఆశల కొత్త సంవత్సరం ఆపరేషన్ సిందూర సమయంలో రెండు దేశాల మధ్య అణు యుద్ధాన్ని తానే ఆపివేసానని ట్రంప్ ఇప్పటికీ గొప్పలు చెప్పుకొంటున్నారు. ఈ విషయంలో ఆయన 'అహంకారం' దెబ్బతినకుండా భారత్ తెలివిగా వ్యవహరించి ఉంటే ఇన్ని సమస్యలు ఎదురయ్యేవి కావని దౌత్యా నిపుణులు భావిస్తున్నారు. రష్యాపై అమెరికా ఆంక్షలను బేతఖార్ చేస్తూ భారత్ కన్నా చైనా, ఐరోపా దేశాలు ఎక్కువగా దిగుమతులు చేసుకొంటున్నా మాట్లాడని ట్రంప్ కేవలం చమురు చౌకగా వస్తుందని కొంటున్న భారత్‌ను లక్ష్యంగా చేసుకొని, సుంకాలను 50 శాతంకు పెంచేందుకు ఈ 'అహంకారమే' కారణం అని దౌత్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఈ సమయంలో పాకిస్థాన్‌తో సంప్రదింపులు జరిపిన అమెరికా ఆ దేశాన్ని మందలించి, కాల్పుల విరమణకన్నా గత్యంతరం లేకుండా చేసిందని తెలివిగా చెప్పినా మరో విధంగా ఉండేదా? మన జాతీయ సార్వభౌమత్వాన్ని రాజీపడకుండా చాకచక్యంగా వ్యవహరించే ప్రయత్నం చేయలేదు. అందుకు స్వదేశంలో రాజకీయ ప్రయోజనాలే అడ్డు వచ్చాయా? కొత్త బహుళ ధ్రువ ప్రపంచంలో, భారతదేశం ఒక అసాధారణమైన పాత్ర వహించాల్సి ఉంది. స్నేహపూర్వక సంబంధాలు ఉన్నప్పటికీ, పాకిస్తాన్ ప్రధాన సైనిక సరఫరాదారుగా, మన సరిహద్దు భూభాగంపై శత్రుహక్కుదారుగా చైనా ఒక ప్రధాన ముప్పుగా మిగిలిపోయింది. సుంకాల ఒప్పందంపై అమెరికాతో ప్రతిష్టంభన నెలకొన్నప్పటికీ గత నవంబర్‌లో అన్నికాలాలలోనూ అత్యధిక ఎగుమతులు నెలకొనడంతోపాటు, 2025లో ఆకట్టుకునే ఆర్థిక వృద్ధి నమోదు చేయడం ద్వారా ఈ ప్రతిబంధకాలు తట్టుకోగలననే సంకేతం భారత్ ఇవ్వగలిగింది. అమెరికా, కెనడా వంటి అనేక దేశాలలో భారతీయ విద్యార్థులు, ఉద్యోగం కోసం వెళ్ళినవారు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. చివరకు రష్యా, ఉక్రెయిన్ సైన్యాలలో సైతం మోతపూరితంగా చేరి చావుకు తెచ్చుకుంటున్నారు. అయినా, భారత ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించడం తప్ప ఏమీ చేయలేకపోతున్నది. అన్ని పొరుగు దేశాలతో భారత్ సంబంధాలు ఆందోళనకరంగానే ఉన్నాయి. ఆయా దేశాలలో భారత్ వ్యతిరేకశక్తులు విజృంభిస్తూ ఉండటం, మరోవంక చైనా, పాకిస్థాన్ ప్రాబల్యం వారిపై పెరుగుతూ ఉండటం తీవ్రంగా పరిగణించాల్సిందే. దౌత్యవిధానాలను స్వదేశీ రాజకీయ ప్రయోజనాలతో ముడిపెడుతూ వస్తుండడంతో భారత్ అంతర్జాతీయంగా తీవ్రమైన ఒత్తిడులను ఎదుర్కొంటుందని గుర్తెరగాలి. స్వదేశీ రాజకీయ ప్రయోజనాలకు పరిమితం కాకుండా అంతర్జాతీయంగా భారత్ ప్రయోజనాలు, ప్రతిష్టలను దృష్టిలో ఉంచుకోవాలి. భారతదేశం బహుశా పాకిస్తాన్ నుండి ఈ సందర్భంగా ఒక పాఠం నేర్చుకోవచ్చు. మనం ఒక ప్రతిపాదన చేసామంటే దానిని అమలు చేస్తామని కాదని తెలుసుకోవాలి. తిరుగుబాటుతో నిండిన బలూచిస్తాన్‌లో చమురుకోసం లేదా శాంతియుతంగా ఖనిజాల కోసం తవ్వకాలు విజయవంతంగా చేపట్టడానికి అమెరికానుండి తీవ్రమైన ఒత్తిడులు ఎదురవుతున్నాయి. పాకిస్తాన్ ఆకర్షణీయమైన ఒప్పందాన్ని అందించడంలో చాతుర్యం, సాహసోపేతత్వాన్ని ప్రదర్శించింది. తద్వారా ఆ ప్రాంతంలో తిరుగుబాటుదారులు కట్టడి చేసేందుకు ఎత్తుగడవేసింది. అంతమాత్రం చేత సమీప భవిష్యత్‌లో ఆ ఒప్పందం అమలవుతుందని చెప్పలేం.

# కథా సాహిత్యంలో కొత్త ఒరవడులు అల్లం రచనలు

సాధారణంగా కథల పాఠకులు కొత్తదనం కోరుకుంటారు. ఇది గ్రహించే కథా రచయితలు పాఠకులను తమ కథల పట్ల ఆసక్తిని పెంపొందించే కథా వస్తువులను ఎంచుకునే ప్రయత్నం చెయ్యడం కద్దు. దీనిని పూర్తిగా అర్థం చేసుకుని తెలుగు కథా రచనలో కొత్త ఒరవడిని సృష్టించా డు అల్లం శేషగిరి రావు. ఎన్నో కథలు వచ్చాయి కాని తెలుగులో వేట గురించి కథలు అల్లం శేషగిరిరావు రాసేవరకూ రానేలేదని చెప్పవచ్చు. అడవిలోని క్రూర మృగాల ప్రాకృతిక ధర్మాలను కథా వస్తువుగా తీసుకున్నా , మానవ మానసిక స్థితిని నిగూఢంగా సూచించడమే ఆయన రచనా లక్ష్యంగా ప్రస్ఫుటం అవుతుంది. మామూలుగా కాక, అయన కథలను విశ్లేషణా పరంగా ఆలోచనకు భూమిక చేశాడు. అల్లం శేషగిరిరావు (డిసెంబర్ 9, 1934 – జనవరి 3, 2000) ప్రముఖ తెలుగు కథా రచయిత. 1934, డిసెంబర్ 9 న ఒడిశా (నాటి ఒడిషా) లోని గంజాం జిల్లాలో జన్మించాడు. శేషగిరి రావు కథలు తమాషాకు రాసిన కథలు కావు. జీవితం గురించి రచయిత తీవ్ర ఆలోచన, లోతుగా పరిశీలన, జీవితంలో అన్యాయాల గురించి ఆందోళన, వేటకథల నేపథ్యంగా అర్థం చేసుకోవచ్చు. వేటాడడం, అడవి మృగాల స్వభావం, సహజ లక్షణం. ప్రాకృతిక ధర్మం కూడా. సంస్కార వంతుడైన మనిషి మృగంలా మారి బలహీనుణ్ని పీక్కుతినే అరాచ కత్వం, బడుగుల మూలుగులను పీల్చేసే బలాధిక్యతల గురించి నిక్కచ్చిగా, నిజాయతీగా మాట్లాడే కథలు తెలుగులో తక్కువ కనిపిస్తాయి. అలాంటి అరుదైన కథలను పాఠకులకు అందించి, ఆలోచింప చేసిన రచయిత అల్లం శేషగిరిరావు. ఆయన తెలుగు హెమింగ్వే గా లబ్ధ ప్రతిష్టులు. తరాలు మారినా, కాలంలో మార్పు వచ్చినా, అలనాటి నుండి సామాజిక పరిస్థితులలో ఆశించిన మార్పు రానేలేదు. బలవంతుడు, బలహీనునిపై, నిస్సహాయతలపై ఆధిపత్యం కొనసాగుతూనే ఉంది. నాగరిక ముసుగులో దాగిన ఈ అమానవీయతను ఉన్నది ఉన్న ట్టుగా చూపెడతాయి శేషగిరిరావు కథలు. ఇవి మనిషిలోని జంతు ప్రవృత్తిని తేటతెల్లం చేస్తాయి. ఎవరూ చూడని కొత్తకోణాన్ని దర్శించేందుకు వీలు కల్పిస్తాయి. కొత్త ఎత్తుగడ, ఉత్కంఠ, ఆసక్తికర ముగింపూ, అటవీ సంబంధ విశేషాలూ, జంతువుల సహజ ప్రవర్తనాస్థితి.. ఇలాంటి అంశాలతో ఈ కథలు పాఠకులను ఆగకుండా చదివింప జేస్తాయి.రైల్వేలో గుమాస్తాగా పని చేసిన అల్లం శేషగిరిరావు సమాజాన్ని నిశితంగా పరిశీలించిన తీరు అమోఘం, అద్వితీయం, అసమానం. మనుషుల ధోరణు ల్లోని మానవీయ, అమానవీయ కోణాలను, అంతః సంఘర్షణలను అయన అర్థం చేసుకని కథా వస్తువులుగా మలచు కున్నాడు. తాను చేసుకున్న అవగాహనకు తనదైన భాష, శిల్పాలను జోడించి పాఠకుల



హృదయాలను అంది పుచ్చుకునే అద్భుత కథలు రాశాడు. 1980లో 'మంచి ముత్యాలు' పేరిట పుస్తక రూపంలో వచ్చాయి. మరిన్ని కథలను కలుపుకుని 'అరణ్య ఘోష'గా వెలువడ్డాయి. ఇటీవల కథా స్రవంతి (అరసం) వారు 'అల్లం శేషగిరిరావు కథలు' పేరిట ఎంపిక చేసిన వాటిని ప్రచురించారు. శేషగిరిరావు రాసినవి తక్కువే. వాటిలోనూ కొన్ని సుదీర్ఘంగా సాగుతాయి. అయితే.. విషయ ప్రాధాన్యం, వైవిధ్యం మూలంగా ఆ నిడివి పాఠకులను అంతగా బాధించదు. 'మృగ తృష్ణ, వఱడు, ది డెత్ ఆఫ్ ఎ మేనిటర్, జాతి కుక్క, పులి చెరువులో పిట్టల వేట, అశ్వమేథం, నరమేధం, చీకటి' తదితరాలు శేషగిరిరావు కథల్లో చెప్పుకోదగినవి. మనిషికి ప్రతిబింబాలు 'వఱడు' కథ 'దర్పణ్ సీరిస్'లో భాగంగా దూరదర్శన్‌లో సింగిల్ ఎపిసోడ్‌గా ప్రసారమైంది. వఱడు లాంటి మనుషులు మన సమా జంలో ఉన్నారని హెచ్చరించిన ఈ కథ, నాటకం గానూ విశేష ఆదరణ పొందింది. వఱడంటే 'ముసలి నక్క' అని నిఘంటు అర్థం. ముసలి నక్కలు వాటంతటవి వేటాడి తినలేవు కదా. దాంతో పగలంతా ఇతర జంతువుల ఉనికిని కనిపెట్టి, రాత్రిపూట పులిని వాటిమీదకి ఉసిగొల్పి చంపిస్తాయి. పులి తినగా మిగిలిన మాంసంతో కడుపు నింపుకుంటాయి. ఈ కథలో మనిషిలో దాగుండే జంతు స్వాభావిక క్రౌర్యాన్ని చూపించాడు. అందుకే ఈ కథకు 'ది డెత్ ఆఫ్ ఎ మేనిటర్'గా పేరు పెట్టాడు. 'మృగ తృష్ణ' కథలో కనిపించేది దుప్పి వేట కాదు. అది అక్షరాలా బలహీనుడి మీద బలవంతుడి వేట మాత్రమే. ఒకరిది విలాసం కొరకు వేట. మరొకరిది జీవిక కోసం పోరుబాట. పులులను దర్జాగా వేటాడి, వాటి చర్మాలను కోటగోడలకి వేలాడ దీసుకునే జమిందారీలను ఏ చట్టాలూ ఏమీ చేయలేవు. చర్యలు తీసుకోనూ లేవు. పిట్టలను కొట్టి బతికే బడుగు జీవులకే అన్ని శిక్షలూ అమలవు తుంటాయి. కన్నీటిగాథ 'చీకటి', ఆరిపోయిన చైతన్యాగ్ని కణాన్ని రాజేస్తుంది.మనిషికి ప్రతిబింబాలు తుపాకీ చప్పుళ్ల తోనూ, కొండగొర్రె అరు పుల తోనూ, పులి గాండ్రిం పుల తోనూ, దగాపడ్డ దీనుడి మూలుగులతో ప్రతిధ్వనించే శేషగిరిరావు ఏ కథ ను తరిచి చూసినా, వేదనా భరిత 'అరణ్య ఘోష' వినపడుతూ ఉంటుంది. ఉదాత్తంగా, గంభీరంగా సాగిపోయే ఈ కథలు ప్రాకృతిక సౌందర్యాన్ని కొత్తకోణంలో చూపిస్తాయి. వైవిధ్య పక్షి జాతుల ప్రస్తావన అక్కడక్కడ మనసును ఉల్లాస పరుస్తుంది. ఉల్లంకి పిట్టలూ, తీతువ పిట్టలూ, పరదలూ, గూడ కొంగలూ, పాముల వార (పెద్ద కొంగలు).. ఇలా పక్షులూ, వాటి గమనాలనూ గమ్మత్తుగా వివరిస్తారు రచయిత. వేటను వర్ణించేటప్పుడు మాత్రం భయానక వాతావరణాన్ని సృష్టిస్తాడు. వేటాడేది మనిషి అయినా, మృగమైనా అడవి రక్తంలో స్నానించినట్టు ఓ భీతావహ చిత్రం కళ్లముందు కదలాడేటట్టు కథని నడిపిస్తాడు. జానెడుపొట్ట కోసం దేవులాడుకొనే దీనుల పోరాటాలు కనిపిస్తాయి. జంతువుల వేట నేపథ్యంలో మనిషిలో దాగుండే క్రూరత్వాన్ని, నాగరిక సమాజంలో మానవ స్వభావాన్ని మృగాలవైపునుంచి చెప్పుకొస్తాయి అల్లం శేషగిరిరావు కథలు. సాహిత్యంలో వీటిని 'వేట కథలు' అన్నారు. కానీ, చారిత్రకంగా వేట అసలు అర్థాన్ని నిర్వచించ గలిగితే ఇవి సమాజంలోని ఆధిపత్య శక్తుల చేతుల్లో నానా హింసలకు గురైన బడుగుల జీవితాలను కళ్లకుకట్టే యాథార్థ గాథలని అర్థమవుతుంది. ఇదే మారణ హోమం ఇప్పటికీ కొనసాగుతుందని ఈ కథలు చదివితే పాఠకులు కచ్చితంగా అంగీకరిస్తారు. బతుకే బలిపీఠంగా మారుతున్న నేటి సమాజంలో ఆధిపత్యం మీద పోరాటం చేసే వారు ఎప్పుడూ ఓడిపోతూనే ఉంటారు. చీకటి కోణా లెన్నింటినో వెలుతురు బాట పట్టించిన అల్లం శేషగిరిరావు తర్వాత, మళ్లీ ఇలాంటి కథలు మళ్లీ రానే రాలేదు.

# సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే

ప్రేమ స్వరూపిణి, భారతీయ సంఘ సంస్కర్త, రచయిత్రి, తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సమాజ విప్లవకారిణి, తొలి మహిళా ఉపాధ్యాయురాలు, తొలి బాలికల పాఠశాల వ్యవస్థాపకురాలు, కుల వ్యవస్థ వ్యతిరేకి, మహిళా హక్కుల పరిరక్షకురాలు, పేదల పక్షపాతి, ధైర్య కవచం ధరించిన ధీశాలి, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన సావిత్రిబాయి పూలే కులమతాలకు అతీతంగా సమానత్వ సాధనకు కృషి చేసిన మహోన్నత మహిళ. నిమ్నవర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన జ్యోతీరావ్ పూలే సహధర్మచారిణి అయిన సావిత్రి బాయి, తన భర్తతో కలిసి 01 జనవరి 1848 రోజు పూణెలో ప్రప్రథమంగా బాలికల పాఠశాలను ప్రారంభించిన ధీరవనిత. అస్పృశ్యులు, శూద్రులు, పితృస్వామ్యం, పురుషాధిక్య సమాజ పోకడలు, సకల జనుల హక్కుల ఉల్లంఘనలు, లింగ వివక్ష, కుల వ్యవస్థలకు వ్యతిరేకంగా గళమెత్తిన వీర సబల మహిళా శిరోమణి మన సావిత్రిబాయి పూలే. చీకటి యుగంలో సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సమ న్యాయాల సాధనకు కృషి చేసిన ధైర్య మహిళామణి మన సావిత్రిబాయి. 03 జనవరి 1831 రోజు మహారాష్ట్ర కాస్తారా జిల్లా నయాగావ్ గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన సావిత్రిబాయికి తెలంగాణలోని నిజామాబాదు, ఆదిలాబాదు జిల్లా ప్రాంతాల్లోకి మున్నూరుకాపు వర్గానికి చెందిన బంధువులు కూడా ఉండడం ఒక విశేషం. తన 9వ ఏటనే 13 ఏండ్ల జ్యాతిరావ్ పూలేను వివాహమాడిన సావిత్రిబాయి తన భర్తతో కలిసి నడిచి సంఘ సంస్కరణకు పూనుకున్నారు. ఉన్నత, అగ్ర వర్ణాలు వ్యతిరేకించినా వెరవకుండా, భౌతిక దాడులకను కూడా సహిస్తూ, బురద చల్లినా తుడుచుకుంటూ, అసభ్య పదజాల దూషణలను పెడచెవినపెట్టి తమ లక్ష్య సాధనకు జీవితాలను అంకితం చేసిన పుణ్య దంపతులు సావిత్రిబాయి జ్యోతిరావ్వ పూలేలు. నాటి బడుగు వర్గాల ప్రోత్సాహంతో తొలి బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా సాధికారతకు ఆనాడే బీజాలు వేసారు. తమకు సంతానం లేకపోయినా ఒక బ్రాహ్మణ వితంతువు కూమారుడైన యశ్వంతరావును దత్తత తీసుకున్నారు. ఆనాటి సమాజ కట్టుబాట్లు, బ్రాహ్మణ ఆధిక్య సంప్రదాయాలు, అగ్రవర్ణాల పెత్తనాల మధ్య 12 మే 1848 రోజు బహుజనులకు



పాఠశాలను ప్రారంభించారు. ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తిప్పని ధైర్యశాలా మన సావిత్రిబాయి. తమ జీవితకాలంలో గ్రామీణ ప్రాంతాల్లో 52 వరకు పాఠశాలలు నెలకొల్పి బడుగుల బతుకుల్లో సరస్వతీ మాత అక్షర వెలుగులు ప్రసరింపజేశారు. తాము నమ్మారు విలువలకు కట్టుబడిన దంపతులు గృహ బహిష్కారానికి కూడా గురి అయ్యారు. సావిత్రిబాయి పూలే జన్మదినం రోజును తెలంగాణ ప్రభుత్వం "తెలంగాణ మహిళా ఉపా ధ్యాయ దినోత్సవం"గా నిర్వహించుకోవాలని నిర్ణయించడం సముచితంగా ఉన్నది. స్త్రీల అభ్యున్నతి కోరి 1952లో "మహిళా సేవా మండల్" అనే సంఘాన్ని ఏర్పాటు చేసిన సావిత్రి బాయి మహిళల హక్కుల పరిరక్షణకు అవిశ్రాంత పోరాటం చేశారు. మహిళా హక్కులే మానవ హక్కుల్ని నినదించిన మేటి వనిత మన సావిత్రి. అసత్య అగ్రవర్ణ దురహంకారాలకు వ్యతిరేకంగా 1873లో ఆధ్యాత్మిక పునాదులతో "సత్యశోధక్ సమాజ్" అనబడే సంఘాన్ని ప్రారంభించి బాల్య వివాహాలు, మేధ నమ్మకాలు, వితంతువుల శిరోముండనం, సతీసహగమనాలకు వ్యతిరేకంగా పోరాడు తూనే, వితంతు పునర్వివాహాలకు పునాదులు వేసి తమ ఆత్మ సౌందర్యాన్ని రుజువు చేసుకున్నారు. వితంతువులకు ఆశ్రయం, పేద ఆడ పిల్లలకు అన్నం పెట్టడం, గర్భవతులకు పురుళ్లు పోయడం, పురోహితులు లేకుండా వివాహాలు చేయడం, కులాంతర వివాహాలు చేయడం, తల్లి వదిలేసి వెళ్లిన అనాథ శిశువును దత్తత తీసుకోవడం, అంటరానితనాన్ని రూపుమాపడం, కరువు సమయాల్లో వేల మంది బడుగు బలహీనవర్గాల ప్రజలను అక్కున చేర్చుకోవడం, తమ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేయడం లాంటి అసాధ్య లక్ష్యాలను సుసాధ్యం చేసింది మన మహా మహిళ సావిత్రిబాయి పూలే. 1954లో రచయిత్రిగా "కావ్యపూలే", 1891లో "పావన కాశీ సుభోధ్ రత్నాకర్" అనబడే కవితా సంపుటులను ప్రచురించిన సావిత్రిబాయి పూలే ఉపన్యాసాలను 1892లో పుస్తకరూపంలోకి తేవడం జరిగింది. 28 వనంబర్ 1890 రోజు భర్త జ్యోతీరావ్ పూలే మరణంతో అంతులేని దుఃఖాన్ని దిగమింగుతుంటూ దేశంలోనే తొలిసారి తన భర్త చితికి తానే స్వయంగా నిప్పు పెట్టి మరో అభ్యుదయ అధ్యాయానికి తెర తీసారు. 1897లో వచ్చిన ప్లేటు వ్యాధి సమయంలో తన కుమారుడితో కలిసి వ్యాధిగ్రస్థులకు సేవలు చేశారు. కరువు, ప్లేటు వ్యాధి రెచ్చిపోయిన సమయంలో జోలె పట్టి విరాళాల సేకరణ, వైద్య శిబిరాల నిర్వహణ, వేల నిరుపేదలకు బుక్కెడా బువ్వ పెట్టడం, ప్లేగు వ్యాధి బాధిత పిల్లలకు సేవలు చేస్తూ, అదే వ్యాధి బారినపడిన సావిత్రిబాయి 10 మార్చి 1897 రోజు తుది శ్వాస విడిచారు. మన ఏకైక శత్రువు అజ్ఞానమని, అన్ని సమస్యలకు ఔషధం విద్య అంటూ ప్రచారం చేసిన సావిత్రిబాయి "నిత్య చైతన్య జ్ఞాన జ్యోతి". 'ఆధునిక విద్యకు తల్లి (మదర్ ఆఫ్ మాడ్రన్ ఎడ్యుకేషన్)" మహిళా విముక్తిదాత, గొప్ప మానవతావాది, విప్లవకారిణి అయిన సావిత్రిబాయి పూలే సుసంపన్న జీవితం నేటి యువతరానికి దారి దీపం కావాలని ఆశిద్దాం, ఆమె మహోన్నత ఆశయాలను పూర్తి చేయడానికి అవిరళ కృషి చేద్దాం.

## నిట్ లో తొలగించిన కార్మికులను
# వెంటనే విధుల్లోకి తీసుకోవాలి...

### సిఐటియు కాజీపేట కన్వీనర్ కారు ఉపేందర్ డిమాండ్

**హన్మకొండ, జనవరి 03 అక్షర సవాల్ :** వరంగల్ నిట్ లో తొలగించిన ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే వీధుల్లోకి తీసుకొని ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిఐ టి యు ఖాజీపేట కన్వీనర్ కారు ఉపేందర్ డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా నిట్ ప్రధాన గేటు ఎదుట బి ఎం ఎస్ ఆధ్వర్యంలో ధర్నాకు సిఐటియు కాజీపేట కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేసింది ఈ సందర్భంగా సిఐటియు కాజీపేట మండల కన్వీనర్ కారు ఉపేందర్ మాట్లాడుతూ 130 మంది ఔట్సోర్సింగ్ కార్మికులు పనిచేస్తున్న సందర్భంలో ఔట్సోర్సింగ్ కొత్త కాంట్రాక్టర్ 40 మందిని తీసివేయడం దుర్మార్గమైన చర్య అని కారు ఉపేందర్ ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే తొలగించిన ఔట్సోర్సింగ్ కార్మికులను వీధిలోకి తమను అర్ధాంతరంగా పనిలో నుంచి తీసివేద్దాన్ని ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులు అందర్నీ వీధిలోకి తీసుకోవాలని గత మూడు రోజులుగా వరంగల్ నిట్ లో 130 మంది కార్మికులను యధావిధిగా కొనసాగించాలని కారు డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ కార్మికులకు 16 సంవత్సరాల పనిచేస్తున్నారు గత 16 సంవత్సరాల నుండీ కాలానికి రావాల్సిన ఏరియల్ డబ్బులు కల్పించాలని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు నెట్టు అయమాన్యం కొత్తగా నాన్ టీచింగ్ స్టాఫ్ రిక్రూట్మెంట్ 2025- 2026 వేగవంతం చేసింది శాశ్వత ప్రాతిపదికన కోత్తఉద్యోగులు వీధిలోకి చేరితే ప్రస్తుతం స్థానంలో ఉన్న ఔట్సోర్సెస్ సిబ్బందిని వెనక్కి పంపే అవకాశం ఉంది గత 10 నుండి 15 ఏళ్లుగా పనిచేస్తున్న తమను ఇప్పుడు ఉన్నట్టుండి తొలగిస్తే తమ కుటుంబాలు వీధిన పడతాయని కార్మికుల ఆందోళన చెందుతున్నారు ఔర్సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా



వచ్చే జీతాలు సకాలంలో అందడం లేదని సిబ్బంది పీఎఫ్ ఈఎస్ఐ చాలా సందర్భాల్లో జీతం నుండి కట్ అవుతున్న పీఎఫ్ ఈఎస్ఐ వారి ఖాతాల్లో జమ కావడం లేదని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకునే పరిస్థితి లేదని కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు వేతనాలు అందరం లేదని కార్మికుల ఆధ్వర్యంలో వ్యక్తం చేశారు కాంట్రాక్టు గడువు ముగిసిన తర్వాత కొత్త ఏజెన్సీలో వచ్చినప్పుడు పాత కార్మికులను తొలగించడానికి తక్కువ జీతానికి ఒప్పుకోవాలని ఒత్తిడి జరుగుతున్నాయని దీనివల్ల నిరంతరం కార్మిక ఉద్యోగ భద్రత కొరవడుతుందని 2026 పరములో ఈ సమస్యలపై కార్మికులు పాలు సంఘాలు నిలిచిన బాట పట్టాయి నెట్టు మెయిన్ గేటు వద్ద శాంతియుతంగా నిరసనలు తెలిపారు తమను కొనసాగించాలని ఔట్సోర్సింగ్ కార్మికులు డిమాండ్ చేస్తూ ఉన్నారు రాబోయే కొత్త రిక్రూట్మెంట్ లో పనిచేసిన కాలానికి వెయిటేజ్ ఇవ్వాలని కోరుతున్నారు ప్రభుత్వం అధికారులు జోక్యం చేసుకొని కాంటాక్ట్ గడువును పెంచాలని వేతన బకాయి చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు ఇప్పటికే గతంలో 23 మంది గ్రూప్ డి మీా అమ్మ కాదు సుప్రీంకోర్టు స్టే విధించింది ఈ నిబంధనలో కొనసాగుతుండగా వారిని కూడా తొలగించే ప్రయత్నం చేస్తున్నాడు కరెక్ట్ పద్ధతి కాదని ఇది పరీక్షంగా ఔట్సోర్సింగ్ సిబ్బందిపై ప్రభావం చూపుతుందని కార్మికుల జీవితాలతో ఆడుకోవడం కరెక్ట్ పద్ధతి కాదని అన్నారు గ తేడాది నెట్లో దాదాపుగా 130 మంది ఔట్సోర్సింగ్ కార్మికులు నిర్వహిస్తున్నారు 2025 ఏడదిగాను కాంటాక్ట్ పూర్తి కావడం ఏజెన్సీలు మారిన నేపథ్యంలో కొత్త కాంట్రాక్టర్ వచ్చారు ఆయన మాత్రం నిబంధన మేరకు 90 మందిని తీసుకొని మిగతా వారిని మొండి తో కార్మికులు ఆందోళన ఇప్పటికైనా తమ నిధులు తీసుకోవాలని పెండింగ్ జీతాలు కూడా చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకున్నంత వరకు సిఐటియు దశల వారి ఉద్యమాలు నిర్వహిస్తుందని కార్మికులకు న్యాయం జరిగేంత వరకు వారి అండదండగా సంఘీభావం ఉంటుందని ఆయన ప్రభుత్వాన్ని నిట్ అధికారులు చేసుకొని వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ప్రకారం వాపోతున్నారు యొక్క ధర్నా కార్యక్రమంలో సంఘీభావంగా డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు జంపాల రమేష్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొలిపాక కరుణాకర్, బందూరి మల్లేశం, రవీందర్ రావు, ప్రమోద్ రమ రవి, శారద, గాదె మహేందర్, లల్లు, ఒక ధర్నా కార్యక్రమంలో 200 మంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు .

## వాసవిక్లబ్ సెంట్రల్ ఆధ్వర్యంలో
# మహాన్నదానం...





**వరంగల్ సిటీ, అక్షర సవాల్:**వాసవిక్లబ్ వరంగల్ సెంట్రల్ ఇంచార్జి ప్రెసిడెంట్ దివ్వెల పూర్ణచందర్ ఆధ్వర్యంలో శనివారం పౌర్ణమి, ఆరుద్ర నక్షత్రం ఉత్తర ద్వార దర్శనం సందర్భంగా వరంగల్ స్టేషన్ రోడ్డులోని ఆకారపు కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో అన్నప్రసాద వితరణ చేశారు. స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకొని క్లబ్ సభ్యులు పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం జరిగిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఐఈసి అధికారి, డిస్ట్రిక్ట్ వి101ఏ ఇంచార్జి పొట్టి శ్రీనివాస్ గుప్త ప్రారంభించారు. ఈ సందర్భంగా 500 మంది భక్తులకు, బాటసారులకు అన్నప్రసాద వితరణ చేసినట్లు క్లబ్ ఇంచార్జి ప్రెసిడెంట్ దివ్వెల పూర్ణచందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ క్లబ్ సెక్రెటరీ చెల్పూరు హేముచందర్, ట్రెజరర్ కల్వ రాజ్ కుమార్, జడ్.సి అనంతుల కుమారస్వామి, డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ పాల సత్యనారాయణ, ఉప్పల మల్లికార్జున్, క్లబ్ సభ్యులు యాద శ్రీనివాస్, గుండా సురేష్, వి.రాజేంద్రప్రసాద్, జి.సుధాకర్, దేవా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### శివనగర్ మీసేవ కేంద్రంలో
### ఖిలా వరంగల్ తహశీల్దార్ కార్యాలయం మార్పు



**వరంగల్ జనవరి 3 అక్షర సవాల్ :**వరంగల్ ఫోర్ట్ రోడ్డు రుద్రమ్మ నగర్లో గల ఖిలా వరంగల్ మండల రెవెన్యూ కార్యాలయాన్ని శివనగర్లోని మున్సిపల్ మీసేవ కేంద్రం లో ని మొదటి అంతస్తులోకి మార్చుతున్నట్లు తహశీల్దార్ ఎండీ ఇక్బాల్ తెలిపారు. కార్యాలయం మార్పునకు సంబంధించిన పనులను శనివారం ఆయన పరిశీలించారు. సోమవారం నుంచి పూర్తి స్థాయి సేవలు ఇక్కడి నుంచే అందిస్తామన్నారు. ఖిలా వరంగల్ మండల ప్రజలు, రైతులు కార్యాలయ మార్పునకు సహకరించాలని కోరారు.

## విద్యా దీప్తి సావిత్రిబాయి పూలేఘనంగా
## మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



**నెక్కొండ, డిసెంబర్ 3 అక్షర సవాల్:** సామాజిక అణచివేత,మహిళలపై వివక్షతకు వ్యతిరేకంగా పోరాడుతూ బాలికల విద్యా వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మహిళలు,బాలికలు జీవితంలో ప్రతి రంగంలో ముందుకు సాగాలని అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు బూర్గుపల్లి శ్రవణ్ కుమార్ అన్నారు. పాఠశాలలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,ఆమె చేసిన సేవలను ఉపాధ్యాయులు స్మరించారు.బాలికల విద్యా సాధికారతకు సావిత్రిబాయి పోరాటమే మార్గదర్శకమైందని,మహిళల పట్టుదల వల్లే అనేక కుటుంబాల్లో వెలుగు నిండుతోందని శ్రవణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో సేవలందిస్తున్న ఉపాధ్యాయినిలు మిట్టపల్లి గీత, కంపా భూలక్ష్మిలకు శాలువాలు కప్పి సత్కారం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు గీత,యాకయ్య,భూలక్ష్మి,వెంకట్రాజం,దయాకర్,రమేష్,సునీత తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో
# మహిళా సాధికారత...

### కేయూలో ఘనంగా ఉపాధ్యాయినుల దినోత్సవ వేడుకలు

**వరంగల్, జనవరి 3 అక్షర సవాల్ :** మహిళా ఉద్యోగినులు తమ సంపూర్ణ శక్తి–సామర్థ్యాలను విశ్వవిద్యాలయ అభివృద్ధిలో వినియోగిస్తూ ముందుకు సాగుతున్నారని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆధ్వర్యంలో శనివారం సెనేట్ హాల్‌లో నిర్వహించిన మహిళా ఉపాధ్యాయినుల దినోత్సవ వేడుకలను ఆయన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సావిత్రిబాయి పూలే మహోన్నత సామాజిక సంస్కర్తగా భారత సమాజంలో మహిళా విద్యకు బాటలు వేసిన ప్రతిభావంతురాలని వైస్‌చాన్సలర్ కొనియాడారు. మహిళల కృషి సమాజ నిర్మాణంలో కీలకమని,వ్యక్తిత్వ వికాసానికి తల్లే తొలి గురువని చెప్పారు. తరగతి గది నిర్వహణలో ఉపాధ్యాయుడు–ఉపాధ్యాయినిల మధ్య సున్నితమైన కానీ ప్రభావవంతమైన తేడా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మహిళా విద్య ద్వారానే సాధికారత సాధ్యమని గుర్తించిన దూరదృష్టి గల నాయకురాలు సావిత్రిబాయి పూలే నేటికీ స్ఫూర్తిదాతగా నిలుస్తున్నారని అన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహిళలు మానసికంగా–భావోద్వేగపరంగా ఎంతో బలమైనవారని,పురుషుల సహకారంతో నేటి సమాజంలో వారు మరింత ముందుకు సాగుతున్నారని






పేర్కొన్నారు. మైత్రి,గార్గి వంటి మహనీయ మహిళలను అందించిన దేశం భారతదేశమని,అదే వర్గానికి చెందిన ప్రేరణాత్మక వ్యక్తిత్వం సావిత్రిబాయి పూలే అని అన్నారు. వివక్ష,అణచివేతల కాలంలో మహిళా విద్యకు నూతన దిశ చూపిన ఆమె కృషి సమాజ మార్పుకు పునాది వేసిందని వ్యాఖ్యానించారు.అడ్డంకులను అధిగమించడమే విజయానికి పునాది అని,సాంకేతికతను సృజనాత్మకంగా వినియోగించుకోవాలని మహిళలను పిలుపునిచ్చారు.విద్యార్థుల్లో స్ఫూర్తి నింపేందుకు 'స్ఫూర్తి' కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. క్యాంపస్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. మమత,పాలక మండలి సభ్యురాలు బి.సుకుమారి,డాక్టర్ బి. రమ,బీసీ సెల్ సంచాలకులు డాక్టర్ బి. సతీష్ తదితరులు మాట్లాడుతూ ఈ శతాబ్దంలో మహిళలకు విస్తృత అవకాశాలు లభిస్తున్నాయని,బాధ్యతతో పాటు మహిళా శక్తి అపారమని అభిప్రాయపడ్డారు.సభకు అధ్యక్షత వహించిన మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు డాక్టర్ బి.దీపా జ్యోతి మాట్లాడుతూ జ్ఞానం అత్యంత శక్తివంతమైన ఆయుధం–ఆత్మవిశ్వాసమే మహిళా సాధికారతకు మూలాధారమని పేర్కొన్నారు.భయం కాదు ధైర్యాన్ని ఎంచుకొని బాలికలు,అణగారిన వర్గాలకు విద్యా ద్వారాలు తెరిచిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలని స్మరించారు.ఈ కార్యక్రమంలో బోధనా,బోధనేతర సిబ్బంది, పరిశోధకులు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదివాసి విద్యార్థులకు
## దానధర్మ ట్రస్ట్ చేయూత...





**మంగపేట, జనవరి 03, అక్షర సవాల్:**మండలంలోని కమలాపురం గ్రామ శివారు ఆదివాసి గ్రామమైన రేగుల గుడెంలోని విద్యార్థులకు దానధర్మ ట్రస్ట్ ఫౌండర్ గంట రాధా శనివారం ఆదివాసి విద్యార్థులకు ప్లాస్టిక్ టిఫిన్ బాక్సులను అందించి చేయూతనిచ్చారు ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ గంట రాధా మాట్లాడుతూ విద్యార్థుల చదువుకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు గ్రామీణ ఆదివాసి ప్రాంతాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాలకు మా వంతు కృషి చేస్తామని అన్నారు దానధర్మ ట్రస్ట్ చేస్తున్న సేవలకు గూడెం వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## హేమాచలంలో
# భక్తుల సందడి...



**మంగపేట, జనవరి 03, అక్షర సవాల్:**కొండలపై కొలువుతీరిన మల్లూరు గుట్ట శ్రీ హేమాచల లక్ష్మి నృరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకోవడానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో హేమాచలం సందడిగా మారింది శనివారం స్వామివారికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడంతో దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతుంది



ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులగోత్రనామాలతో అర్చనలు అభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించిభక్తుల సౌకర్యార్థం ప్రతి శనివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు

## గ్రామపంచాయతీ
# అధికారుల నిర్లక్ష్య ధోరణి

- ప్రజలు నీటి ఎద్దడితో సతమతం
- మరమ్మత్తులు నోచుకొని త్రాగు నీటి పైపు
- అధికారుల చర్యలు శూన్యం - కాలనీవాసుల ఆవేదన





**మంగపేట, జనవరి 03, అక్షర సవాల్:**గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్య ధోరణి కళ్లకు కట్టినట్టు కనబడుతుంది వివరాల్లోకి వెళితే కమలాపురం టీడీపీ కాలనీలోని ప్రజలు నీటి ఎద్దడితో సతమతం అవుతున్నారు త్రాగునీటి పైపు పగిలి నెలలు గడుస్తున్న మరమ్మత్తులు చేపట్టకపోవడంతో అధికారుల చర్యలు మాత్రం శూన్యమని కాలనీవాసులు మండిపడుతున్నారు రాష్ట్ర నలుమూలల నీటి ఎద్దడిని తరిమికొట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజలకు శుద్ధ త్రాగు నీటిని అందించడానికి తాపత్రయ పడుతుంటే అందుకు భిన్నంగా గ్రామపంచాయతీ అధికారులు వ్యవహరిస్తున్నారు త్రాగునీరు నేరుగా డ్రైనేజీలో కలిసి వృధా అవుతున్నాయని సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ మరమ్మతులు చేపట్టకపోవడంతో కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పిల్లి గుండ్ల తండ జి పి కి
### రేషన్ షాప్ మంజూరీ చెయ్యాలి..




గ్రామ సర్పంచ్ రమేష్ నాయక్

**మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 3 అక్షర సవాల్:**మహబూబాబాద్ జిల్లా కురవి మండలం పిల్లిగుండ్ల తండా గ్రామపంచాయతీలో తండా ప్రజలు రేషన్ బియ్యం తీసుకోవడానికి తండా నుంచి రైల్వే గేట్ దాటి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న తాటియ తండా గ్రామ పంచాయతీకి వెళ్లే బియ్యం తీసుకుంటున్నారు ఆ బాధ చూడలేక నూతన సర్పంచ్ బానోతు రమేష్ నాయక్ తమ తండాకి ఒక రేషన్ షాప్ కావాలని శనివారం మండల ఉపతహసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామావత్ లీల గోపి తండా పెద్దలు ముఖ్య స్వామ్ల నాయక్ ,బక్ష శివ ,కృష్ణ, లింగ తండా యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## రామగుండంలో మొదలైన
# కార్పొరేషన్ ఎన్నికల సందడి...

**60, డివిజలతో పెరిగిన ఆశావాహులు**
**అనుకున్నది ఒక్కటి! అయినది ఒక్కటి!**
**అధికార పార్టీ టికెట్ నాకేనంటూ ప్రచారం**
**కాంగ్రెస్ నాయకులు మొదలైన గుబులు**

**గోదావరిఖని :** తెలంగాణ ప్రభుత్వం కార్పొరేషన్ ఎలక్షన్లు ఫిబ్రవరిలో జరుపుతామని తెలపడంతో రామగుండం కార్పొరేషన్ లో మొదలైన రాజకీయ సందడి పోటీ చేయదలుచుకున్న ఆశావాహులు రామగుండం డివిజన్లో ఇప్పటినుండే స్థానిక వార్డు ప్రజలను, కుల సంఘాలను, పెద్దమనుషులను, యువకులను కలుసుకుంటూ ఇప్పటి నుండే చర్చలు జరుపుతున్నారు.

**రిజర్వేషన్ అనుకూలిస్తే....**

రామగుండం కార్పొరేషన్ రిజర్వేషన్ అనుకూలిస్తే ఏ డివిజన్ నుండి పోటీ చేయాలంటూ ఇప్పటి నుండే లెక్కలు వేస్తున్నారు. అంతేకాకుండా అభ్యర్థుల గెలుపు సులభతరం అయ్యే డివిజన్ పోటీ చేయాలని, డివిజన్లో రిజర్వేషన్, జనరల్, బీసీ, ఎస్సీ, అవుతుందని అభ్యర్థులంతా ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. డివిజన్లో పురుషుల, మహిళ అవుతుందా! ఆశావాహులు లెక్కలు వేస్తున్నారు. ఒకవేళ రిజర్వేషన్ అనుకూలించకపోతే ,ఏ డివిజన్ నుండి పోటీ చేయాలా! లేదా ఉన్న డివిజన్లో పోటీ చేయాలా అంటూ లెక్క వేయడమే కాకుండా ఆశావాహుల కుల బలం ఎంత ఉంది. తమ స్నేహితులు ఎంతమంది ఉన్నారు. ఇప్పటి నుండే లెక్కలో మునిగారు. డివిజన్లో రిజర్వేషన్ అనుకూలించకపోతే తమ తల్లి, లేదా భార్య బరిలో ఉంటుందని జోరుగా ప్రచారం చేస్తున్నారు.

**60 డివిజలతో పెరిగిన ఆశావాహులు...**

రామగుండం కార్పోరేషన్ 60 డివిజన్ గా ఏర్పడడంతో



పెరిగిన ఆశావాహులు ప్రతి డివిజన్ కు ఓటర్లు కనిష్టంగా 2300 నుండి 3000 మూడు వేల వరకు ఉండొచ్చని అంచనాలతో అభ్యర్థులు లెక్కలు వేసుకుంటున్నారు. ఈ డివిజన్ పెరగడంతో కొందరి అభ్యర్థులకు గెలుపు సులభం కావడం, కొంతమంది అభ్యర్థులకు గెలుపు కష్టంగా మారిందని అంటున్నారు. రామగుండం కార్పొరేషన్ 60 డివిజన్లు ఏర్పడడంతో అనుకున్నది ఒక్కటి అయినది ఒక్కటి అన్నట్లు ఉందని అభ్యర్థులు వాపోతున్నారు. తమ బంధువులు, స్నేహితులు, మరియొక డివిజన్లో కలిశారంటూ కొందరు అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా రామగుండం కార్పొరేషన్ ఎలక్షన్లో ఈసారి రసవత్తరంగా ఉంటుందని స్థానికులు అనుకుంటున్నారు. కాంగ్రెస్ నాయకుల్లో మొదలైన గుబులు. రామగుండం కార్పొరేషన్ ఎలక్షన్లు సమీపించడంతో రామగుండం కాంగ్రెస్ నాయకుల్లో గుబులు మొదలైంది. రామగుండం కాంగ్రెస్ నాయకులు చాలా కాలం నుండి పార్టీని పట్టుకున్న వారికి టికెట్ ఇస్తారా! లేదా! ఈ మధ్యకాలంలో వివిధ పార్టీలను వీడి పార్టీలో చేరిన వారికి టికెట్ లభిస్తుందా! అని కొందరు కాంగ్రెస్ నాయకుల కు గుబులు మొదలైంది. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని అధికారం లేనప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారికి మాత్రమే టిక్కెట్ ఇవ్వాలంటూ పార్టీని వీడి మధ్యలో వచ్చిన పార్టీ టికెట్ ఇవ్వడం సమంజసం కాదని కాంగ్రెస్ నాయకులు చర్చించుకుంటున్నారు . ఏదేమైనా చాలాకాలంగా కాంగ్రెస్ పార్టీని పట్టుకొని ఉన్నవారికి కార్పొరేషన్ ఎలక్షన్ లో అధికార పార్టీ టికెట్ ఇవ్వడం న్యాయమని స్థానికులు అనుకుంటున్నారు.

**అధికారి పార్టీ టికెట్ నాకే!.**

రాబోయే రామగుండం కార్పొరేషన్ ఎలక్షన్లలో అధికార పార్టీకి చెందిన టికెట్ నాకేనంటూ నన్నే గెలిపించాలంటూ ఇప్పటి నుండే డివిజన్లో ఓటర్లను కలుసుకుంటూ వారికి నచారణ అదే చెబుతున్నారు. డివిజన్లో చాలామందికి చాలా కాలం నుండి ఆపద సమయంలో ఆదుకున్నాను అంటూ అంతేకాకుండా అధికార పార్టీ టికెట్ నాకే సొంతం అంటూ ఓటర్లకు చుట్టూ తిరుగుతూ వారిని మచ్చిక చేసుకుంటున్నారు.

**డివిజన్లో మొదలైన మద్యం, విందులు, హోమీలు.**

రామగుండం కార్పొరేషన్ ఎన్నికలలో గెలవడానికి ఆశావాహులు డివిజన్లోని ఓటర్లకు ఇప్పటి నుండే హామీలతోపాటు వారికి పార్టీలు ఇవ్వడమే కాకుండా డివిజన్ యువకులకు, కుల పెద్దలకు,

డివిజన్ పెద్దమనుషులకు విందులు,హామీలు, ముడుపులు కూడా అందుతున్నాయని స్థానిక డివిజన్లో ఓటర్లు అనుకుంటున్నారు. రాబోయే రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో డివిజన్ ఓటర్లు తమ డివిజన్ ను అభివృద్ధిపరిచే వారిని, విద్యావంతులను, సామాజిక సేవ చేసే వారిని గెలిపించుకోవాలని అనుకుంటున్నారు.

# జనవరిలోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్

- మొదటి పేజీ తరువాయి

నుంచి ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. ఇందులో భాగంగా జడ్చర్లలో ప్రచారం ప్రారంభిస్తారు. అక్కడ జరిగే బహిరంగ సభలో మాట్లా డుతారు. అలాగే ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా ఆరు,ఏడు ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్నారని సమాచారం. ఇందుకోసం ప్రాథమిక కసరత్తు కూడా ప్రారంభించారు. ఈ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ సీరియస్ గా తీసుకోవ డంతో పార్టీ గుర్తుపైన జరిగే ఎన్నికలు కావడంతో అధికార పార్టీ ఎమ్మెల్యేలు అలర్ట్ అయ్యారు. ఇప్పటికే సర్పంచ్ఎన్ని కల్లో తక్కువ సీట్లు రావడం, పోటాపో టిగా సీట్లు రావడం ఇలాంటి ఎమ్మెల్యే బందరు తమ నియోజకవర్గంలోని పాలిటి ఎన్నికలపై దృష్టి పెట్టారు. అభ్యర్థుల ఎంపిక, ఏ సామాజిక వర్గానికి రిజర్వ్ అయితే ఎవరు బలమైన అభ్యర్థి అవుతారు.వాటిల్లో లెక్కలు వేస్తున్నారు. సర్పంచ్ ఎన్నికలు పార్టీ గుర్తుపై కాకుండా ఇండిపెండెంట్ గా జరగడంతో ఏదో ఒకటి చెప్పి తప్పించుకున్నా. మున్సిపల్ ఎన్నికల్లో అలాంటి అస్కారం లేదు. దీంతో ఎలాగైనా అత్యధిక వార్డులను గెలవా లని లక్ష్యంగా పెట్టుకొని అధికార కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యేలు లక్ష్యంగా పెట్టుకున్నారు. సర్పంచ్ ఎన్నికలు, ఇప్పుడు జరిగే మున్సిపాలిటిల్లో రెండింటి లోనూ తక్కువ సీట్లు వస్తే ఎమ్మెల్యేలపై మరింత కఠినంగా వ్యవహరించాలని, రాబోయే ఎన్నికల్లో వారికి ఎమ్మెల్యే టిక్కెట్లు కట్ చేయడంపై ఈ ఎన్నికల ద్వారా కొంత వరకు ఒక అంచనాకు రావచ్చని విశ్లేషిస్తున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రెండింటిలోనూ విజయం సాధించలేకపోయారు కాబట్టి ఆ నియో జకవర్గాల్లో ప్రత్యామ్నాయ నాయకత్వం గురించి ఆలోచించాలనే ఒక నిర్ణయానికి వచ్చారు. పట్టణ ప్రాంతాల్లో గెలవడానికి బీఆర్ఎస్ సహా ఇతర పార్టీల నుంచి చేరి కలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యేలు పనిచేస్తున్నారు. అధికార పార్టీలోకి రావాలని, తాము అన్ని చూసుకుంటామంటూ వారికి భరోసా కల్పిస్తూ పార్టీలో చేర్చుకోవడానికి సిద్ధమవుతున్నారు. బీఆర్ఎస్ నుంచి చేరికలు ప్రో త్సహిం చడం ద్వారా ఆ పార్టీని ఖాళీ చేయడం పార్టీలో మిగిలిన వారి ఆత్మస్థైర్యం దెబ్బతింటుందని, బలమైన అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ వారే ఉంటే గెలుపు సులువు అవుతుందని అంచనా వేస్తున్నారు. అయితే ఈ నెల 28వ తేదీ నుంచి మేడారం జాతర ప్రారంభంకానుంది. నాలుగు రోజుల పాటు జాతర ఉండనుంది. అయితే ఈ జాతరకు ముందే ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని, జాతర ఉన్నా.. ముందుకు వెళ్లే చాన్స్ ఉందని కాంగ్రెస్ నాయకులు గుర్తుచేస్తున్నారు. ఈనెల 10వ తేదీ వరకు వార్డుల వారిగా ఓటరు జాబితా ఖరారు కానుంది. ఆ తర్వాత పోలింగ్ కేంద్రాలను ఖరారు చేయడానికి షెడ్యూల్ విడుదల చేయనున్నారు. ఆలోగానే డెడికేటెడ్ కమిషన్ నివేదిక తెప్పించుకొని కేబినెట్ ఆమోదించనుంది. ఆ తర్వాత మేయర్, చైర్మన్ల రిజర్వేషన్లను ఖరారు చేస్తారు. జిల్లా కలెక్టర్లు వార్డుల రిజర్వేషన్లు ఓకే చేసి ఆ జాబితాను ఎన్నికల సంఘానికి అందిస్తారు. అనంతరం ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయనుంది.

**ఇన్ ఛార్జి మంత్రులదే బాధ్యత:**

మున్సిపల్ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెల వడంలో భాగంగా గెలుపు బాధ్యతలను సీఎం రేవంత్ రెడ్డి ఇన్ ఛార్జీల మంత్రులకు అప్పగించారు.

# తెలంగాణలో తగ్గిన రిజిస్ట్రేషన్లు

- మొదటి పేజీ తరువాయి

తగ్గింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది సుమారు 50,000 రిజిస్ట్రేషన్స్ తక్కువగా నమోదయ్యాయి. గత ఏడాది డిసెంబర్ నాటికి 13 లక్షల డాక్యుమెంట్లు నమోదు కాగా.. ఈసారి ఆ సంఖ్య 12.50 లక్షలకు పడిపోయింది. ఇందులో నివాస, వాణిజ్య ప్రాంతాల రిజిస్ట్రేషన్లతో పాటు వివాహ నమోదులు, మ్యుటేషన్లు కూడా ఉన్నాయి.రిజిస్ట్రేషన్ల సంఖ్య తగ్గినప్పటికీ.. ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో స్వల్ప పెరుగుదల కనిపిస్తోంది. గత ఏడాది ఇదే సమయానికి రూ. 10,500 కోట్ల ఆదాయం రాగా.. ఈ ఏడాది రూ. 11,100 కోట్లు సమకూరాయి. అయితే.. ప్రభుత్వం నిర్దేశించుకున్న రూ. 19,100 కోట్ల భారీ ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడం ఇప్పుడు క్లిష్టంగా మారింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మొత్తం రూ. 14,230 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. ప్రస్తుత లక్ష్యాన్ని చేరుకోవాలంటే మిగిలిన మూడు నెలల్లో సుమారు రూ. 7,800 కోట్లు వసూలు చేయాల్సి ఉంటుంది.. ఇది దాదాపు అసాధ్యమని అధికారులు భావిస్తున్నారు.ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్, మే, సెప్టెంబర్ , నవంబర్ నెలల్లో మాత్రమే రిజిస్ట్రేషన్లు ఆశాజనకంగా సాగాయి. మిగిలిన నెలల్లో వృద్ధి మందగించిందని సర్వేలుల చెబుతున్నాయి. ముఖ్యంగా డిసెంబర్ నెలను 'పేలవమైన పనితీరు' ఉన్న నెలగా అధికారులు పేర్కొన్నారు. గత ఏడాది డిసెంబర్‌లో 1.15 లక్షల రిజిస్ట్రేషన్లు జరగ్గా.. ఈ ఏడాది కేవలం 1 లక్ష మాత్రమే నమోదయ్యాయి. దీనికి భిన్నంగా జూలై 2024లో 2 లక్షల రిజిస్ట్రేషన్లు జరగ్గా.. జూలై 2025లో అవి 1.65 లక్షలకు తగ్గిపోయాయి.అమ్మకాలు తగ్గినా ఆదాయం పెరగడానికి ప్రధానంగా రెండు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి.. ప్రస్తుతం కొనుగోలుదారులు ఎక్కువగా బ్యాంకు రుణాల పై ఆధారపడుతున్నారు. ఎక్కువ లోన్ పొందడం కోసం ఆస్తి విలువను ఎక్కువగా చూపిస్తూ రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. మరో కారణం ఏంటంటే.. హైదరాబాద్ , దాని చుట్టుపక్కల జిల్లాల్లో భూముల ధరలు విపరీతంగా పెరగడం వల్ల.. ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో ఎక్కువ విలువకే రిజిస్ట్రేషన్లు చేయాల్సి వస్తోంది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితుల్లో గత ఏడాది కంటే 20 శాతం అదనపు ఆదాయం వచ్చినా అది పెద్ద విజయమేనని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని
# నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు**

**పెద్దపల్లి:**మహాత్మాగాంధి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే ప్రధాని నరేంద్ర మోడీ గాంధీ పేరును తొలగించి కొత్త చట్టాన్ని తీసుక వచ్చిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. పాత పథకాన్ని యథావిధిగా కొనసాగించేందుకు బీజేపీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు కృషి చేయాలని, కులం, మతం, ప్రాంతీయ తత్వం పాల పొంగులాంటివని, వాటితో ఎప్పటికి అధికారంలోకి రాలేరని, ప్రజల బాగు కోసం పని చేయాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఎంజీఎస్ఆర్డీఎస్ పథకానికి సవరణ చేసి కొత్తగా తీసుక వచ్చిన వీబీ-జీ రామ్ పథకం జరిగిన చర్చ సం దర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తుంగలో తొక్కి కొత్త పథకాన్ని తీసుక వచ్చిందని, ఆరు మాసాల్లో దీనిని అమలు చేయాలనే దుర్మార్గమైన ఆలోచన చేసిందన్నారు. 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్రం భరించే విధంగా చట్టం చేశారని, తద్వారా తెలంగాణ రాష్ట్రంపై 1800 కోట్ల రూపాయల భారం పడనున్నదని అన్నారు. 2005 లో ఆనాటి యూపీఏ ప్రభుత్వం



సోనియాగాంధీ ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుక వచ్చిందన్నారు. 2009లో ఈ పథకానికి మహాత్మాగాంధి పేరు పెట్టారని అన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూలీల వలసలు ఆగాయన్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని వ్యవసాయ కూలీల, ఇతర కూలీలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరిందన్నారు. ఈ పథకం పేదలకు వరమన్నారు. భార్య భర్తలిద్దరికి ఒకే జాబ్ కార్డుపై ఒకే చోట పని దొరుక తున్నద న్నారు. అలాంటి పథకాన్ని పూర్తిగా ఎత్తి వేసే కుట్రలో భాగంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతున్న దన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుక వచ్చిన మహాత్మాగాంధీ పేరును తీసేయాలనే ఆలోచన చేయడనీ దుర్మార్గ చర్యని దీనిని అసెంబ్లీ సాక్షిగా ఖండిస్తున్నానని అన్నారు. గ డిచిన 12 ఏళ్ల మోడీ పాలనలో ఒక్క కొత్త సంక్షేమ పథకాన్ని తీసుక వచ్చిన పాపాన లేదని, ఉన్న పథకాల ను తుంగలో తొక్కుతు న్నారని ఆరోపించా రు. సర్జికల్ స్ట్రయిక్, రామ్ మందిర్ పేరిట రెండుసార్లు అధికారంలోకి వచ్చారని, ఆ విధంగా ఎప్పటి కీ అధికారంలోకి రాలేరని అన్నారు. కులం, మతం, ప్రాంతీయ తత్వం పాల పొంగు లాంటివని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి చర్చించాల్సిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు బీజేపీకి భయపడి పారిపోయా రని విమర్శించారు. ఆ పథకం గురించి తాము మాట్లాడితే, ఏ ప్రమాదం ఉంటుందోనని బయటకు వెళ్లారని ఎద్దేవా చేశారు. అబద్ధాలతో బతికే బీఆర్ఎస్ నాయకులకు అధికారంపై ఉన్న ధ్యాస ప్రజలపై లేదని విమర్శించారు. కొత్త చట్టాన్ని రద్దు చేసి ఎంజీఎన్ఆర్జీఎస్ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని ఎమ్మెల్యే విజయరమణారావు డిమాండ్ చేశారు. ఈ విషయమై బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రధానిపై ఒత్తిడి తీసుకురావాలని సూచించా రు.

# మున్సిపల్స్ లో కాంగ్రెస్ పాచికలు...

- మొదటి పేజీ తరువాయి



ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా పురపాలక శాఖ పరిధిలో ఉన్న 124 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్లు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గానికి ఫిబ్రవరి వరకు గడువు ఉంది. ఖమ్మం, వరంగల్ నగర పాలకాలు, నకిరేకల్, జడ్చర్ల, అచ్చంపేట, సిద్ధిపేట, కొత్తూరు వంటి మున్సిపాలిటీలకు ఫిబ్రవరి వరకు పాలకవర్గాలకు గడువు ఉంది.పంచాయతీ ఎన్నికల మాదిరిగానే మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా సత్తా చూపించాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. పంచాయతీ ఎన్నికల్లో సానుకూల ఫలితాలు వచ్చిన నేపథ్యంలో.. మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే స్థాయిలో ఫలితాలు వస్తాయని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అందువల్లే ఆయా పురపాలకాల పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతం చేసింది. కీలకమైన నాయకులను పార్టీలోకి చేర్చుకునే ప్రయత్నాలను మొదలుపెట్టింది. మరోవైపు గులాబీ పార్టీ కూడా గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తోంది.. ఇక పంచాయతీ ఎన్నికల్లో కమలం పార్టీ తన స్థాయికి తగ్గట్టుగా ఫలితాలు అందుకోలేకపోయినప్పటికీ.. పురపాలకాలలో సత్తా చూపించాలని భావిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి సత్తా చూపించింది. అయితే ఈసారి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరింత విస్తరించిన నేపథ్యంలో. మెరుగైన ఫలితాలు సాధించాలని బిజెపి నాయకులు భావిస్తున్నారు.

# ఒక్క నీటి చుక్కనూ వదలం...

- మొదటి పేజీ తరువాయి



299 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలుగా నీటి వాటాలపై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సంతకాలు చేశారని గుర్తుచేశారు. అంతేకాదు తెలంగాణకు కేవలం 34 శాతం నీళ్లు సరిపోతాయని కేసీఆర్, హరీష్ రావులు అంగీకరించారని విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇరిగేషన్ పేరుతో రూ.1.80 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

**బీఆర్ఎస్ సమాధానం చెప్పాల్సిందే: మంత్రి శ్రీధర్**

ఈ చర్చలో మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొని మాట్లాడుతూ.. నదీ జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని తెలిపారు. ఈ అంశంపై విస్తృతంగా చర్చించేందుకే సభలో లఘు చర్చను ఏర్పాటు చేశామని చెప్పారు. ఇలాంటి కీలకమైన అంశంపై బీఆర్ఎస్ సభకు హాజరుకాకపోవడం సరైనది కాదని వ్యాఖ్యానించారు. నదీ జలాల అంశంపై ప్రజలకు బీఆర్ఎస్ సమాధానం చెప్పాలని శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు.

# కేటీఆర్ ను పక్కన పెట్టినట్టేనా..?

- మొదటి పేజీ తరువాయి

నడిపించగలుగుతారని.. ఈ విషయం కెసిఆర్ కు గతంలో తెలుసని.. పుత్ర ప్రేమ వల్ల ఆయన కొంతకాలంగా పార్టీ పెత్తనం మొత్తం కేటీఆర్ కు అప్పగించారని.. అయితే తన అంచనాలకు మించిన స్థాయిలో కేటీఆర్ పనిచేయలేకపోతున్నారని.. అందువల్లే శాసనసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా హరీష్ రావుకు అవకాశం కల్పించారని ప్రచారం జరుగుతోంది.హరీష్ రావు ను డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా నియమించిన తర్వాత అసెంబ్లీలో పార్టీ వైఖరిని మరింత బలోపేతం చేస్తుందని గులాబీ నాయకులు అభిప్రాయపడుతున్నారు. శాసనసభలో వ్యూహాలను అమలు చేయడంలో కేటీఆర్ కంటే కూడా హరీష్ రావు మెరుగ్గా పనిచేస్తారని ప్రచారం జరుగుతోంది. హరీష్ రావు కు బాధ్యతలు అప్పగించడం ద్వారా శాసనసభలో పార్టీ పనితీరు మెరుగుపడుతుందని.. బలమైన ప్రతిపక్షంగా భారత రాష్ట్ర సమితి తన పాత్రను పోషిస్తుందని.. గులాబీ పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నారు.. ఇటీవల కాలంలో కవిత కూడా పార్టీని హైజాక్ చేసే కుట్ర హరీష్ రావు అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఆమె ఆరోపణలకు తగ్గట్టుగానే కేసీఆర్ శాసనసభలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బాధ్యతను హరీష్ రావుకు అప్పగించారు. ఈ ప్రకారం కేటీఆర్ ను కెసిఆర్ పక్కన పెట్టినట్టేనా? త్వరలోనే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యత కూడా హరీష్ రావుకు అప్పగిస్తారా? అనే ప్రశ్నలను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. మరి దీనిపై గులాబీ నాయకులు ఇంతవరకు పెదవి విప్పలేదు.

# మావోల్లో మిగిలింది 17 మందే: డీజీపీ

- మొదటి పేజీ తరువాయి

400 మందికి పైగా మావోయిస్టులు ఉండేవారని.. ఇప్పుడు వారి సంఖ్య 66 మందికి చేరిందన్నారు డీజీపీ. ఈ సంఖ్యను బట్టిచూస్తే పీఎల్‌జీ పూర్తిగా క్షీణించినట్లు అర్థమవుతోందన్నారు. రాజిరెడ్డి లొంగుబాటుతో ఇంకా ఒక్కరు మాత్రమే తెలంగాణ స్టేట్ కమిటీ వారు మావోల్లో మిగిలారని వివరించారు. సీఎం పిలుపుత మావోయిస్టులు లొంగిపోతున్నారని డీజీపీ తెలిపారు. డివిజన్ సభ్యులకు రూ. 5 లక్షలు, ఏరియా సభ్యులకు రూ. 4 లక్షలు, మిగతా సభ్యులకు రూ. 1 లక్ష రివార్డ్ ఇస్తున్నట్లు తెలిపారాయన. మొత్తంగా రూ. 1.80 కోట్లు రివార్డ్ లొంగిపోయిన వారికి అందిస్తామన్నారు. తక్షణ సాయంగా రూ. 1 లక్షల చొప్పున ఇస్తున్నట్లు డీజీపీ తెలిపారు. ఇప్పటి వరకు 576 మంది మావోయిస్టులు లొంగిపోయారని డీజీపీ వెల్లడించారు. తమకున్న సమాచారం ప్రకారం మావోయిస్టుల్లో తెలంగాణ నుంచి 17 మంది సభ్యులు మాత్రమే ఉన్నారన్నారు. ఐదుగురు సెంట్రల్ కమిటీలో, నలుగురు స్టేట్ కమిటీ వారు ఉన్నట్లు డీజీపీ చెప్పారు. మిగిలిన మావోయిస్టులు కూడా లొంగిపోవాలని డీజీపీ శివధర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఇదే కాంగ్రెస్‌కు, బీఆర్ఎస్‌కు ఉన్న తేడా..

- మొదటి పేజీ తరువాయి

విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విలువలు, రాజ్యాంగం, పార్లమెంట్ స్ఫూర్తి వంటి మాటలు వల్లెవేస్తారని.. అధికారంలోకి రాగానే అదే విలువలకు తిలోదకాలు ఇస్తారని మండిపడ్డారు. ఇదే కాంగ్రెస్ పార్టీ అసలు నైజమని వ్యాఖ్యానించారు.అధికార పక్షానికి ప్రజెంటేషన్‌కు అనుమతినిస్తే.. బీఆర్ఎస్‌కూ అదేవిధంగా అనుమతి ఇవ్వాలని బీఏసీ సమావేశంలో, ఉత్తరం ద్వారా స్పీకర్‌ను కోరామని హరీశ్‌రావు తెలిపారు. అయినప్పటికీ ఆ అభ్యర్థనను స్పీకర్ తిరస్కరించారని పేర్కొన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి మధ్య ఉన్న అసలు తేడా అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. కాంగ్రెస్ అన్ని సంప్రదాయాలు, పద్ధతులు, మర్యాదలకు భంగం కలిగిస్తూ.. రాజ్యాంగానికే తూట్లు పొడవడాన్ని తన మార్పుగా చూపిస్తోందని ఎద్దేవా చేశారు. ఆ మార్పు అసలు అర్థం ఏమిటో ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

# రోజూ టీ, కాఫీలకు బదులుగా వీటిని తాగితే ఎన్నో లాభాలను పొందవచ్చు



మనలో చాలా మంది ఉదయం లేవగానే టీ, కాఫీలను తాగుతూ ఉంటారు. అలాగే ఉదయం అల్పాహారం తీసుకున్న తరువాత కూడా టీ, కాఫీలను తాగుతూ ఉంటారు. ఉదయం పూట టీ, కాఫీలను తాగడం వల్ల మన ఆరోగ్యానికి హాని తప్ప ఎటువంటి మేలు కలగదు. వీటికి బదులుగా ఉదయం పూట హెర్బల్ టీ లను తాగడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. హెర్బల్ టీలలో కెఫిన్ ఉండదు. వీటిని మూలికలు, పూలు, విత్తనాలు, వేర్లు వంటి వాటితో తయారు చేస్తారు. తరుచూ తాగే టీ ల మాదిరి కాకుండా వీటికి వాడే మూలికలను బట్టి వీటి రుచి, ఆరోగ్య ప్రయోజనాలు మారతాయి. హెర్బల్ టీలు మన ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలను చేకూర్చుతాయి. ఉదయం పూట హెర్బల్ టీలను తాగడం వల్ల మన ఆరోగ్యానికి కలిగే మేలు గురించి పోషకాహార నిపుణులు వివరిస్తున్నారు.

**హైడ్రేషన్ ను పెంచుతుంది..**

రాత్రి చాలా సమయం నిద్రించిన తరువాత శరీరంలో నీటిశాతం తగ్గుతుంది. కనుక ఉదయం నిద్రలేచిన తరువాత హెర్బల్ టీను తాగడం వల్ల శరీరం తిరిగి హైడ్రేటెడ్ గా మారుతుంది. పుదీనా లేదా మందార వంటి వాటితో హెర్బల్ టీలను తయారు చేసి తీసుకోవడం వల్ల రీఫ్రెష్మెంట్ గా ఉండడంతో పాటు శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. హెర్బల్ టీలలో కెఫిన్ ఉండదు. ఈ టీలను తాగడం వల్ల ఎటువంటి గందరగోళం లేకుండా మన ఉదయం చాలా సజావుగా ఉంటుంది. అల్లం లేదా నిమ్మకాయలతో చేసే టీ లలో ఉండే ఉత్తేజకరమైన మిశ్రమాలు శరీర అవయవాలను సున్నితంగా, సహజంగా మేల్కొల్పుతాయి.

**జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి..**

పుదీనా, అల్లం, సోంపు వంటి మూలికలతో చేసే హెర్బల్ టీ లు జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఈ టీ లను తాగడం వల్ల గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. మనం తీసుకునే ఆహారాల్లో ఉండే పోషకాలు కూడా శరీరానికి చక్కగా అందుతాయి. రేగుట, తులసి, డాండెలైన్ వంటి హెర్బల్ టీలను తీసుకోవడం వల్ల కాలేయం, మూత్రపిండాల పనితీరు మెరుగుపడుతుంది. దీంతో డిటాక్సిఫికేషన్ ప్రక్రియ వల్ల శరీరంలో పేరుకుపోయిన విష పదార్థాలు బయటకు తొలగిపోతాయి. దీంతో శరీర ఆరోగ్యం మెరుగుపడు తుంది. ఈ టీ లు ఫ్లేవనాయిడ్స్, పాలీఫినాల్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, వాపును తగ్గించడంలో సహాయపడతాయి. హెర్బల్ టీలను తాగడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మన శరీరానికి రోజంతా ఒక రక్షణ కవచంలా ఈ టీలు పని చేస్తాయి.

**జీవక్రియ వేగం పెరుగుతుంది..**

గ్రీన్ రూయిడోస్, దాల్చిన చెక్క వంటి వాటితో చేసే హెర్బల్ టీలను తాగడం వల్ల శరీర జీవక్రియ పెరుగుతుంది. దీంతో శరీరంలో పేరుకుపోయిన కొవ్వు వేగంగా కరుగుతుంది. ఈ టీలను రోజూ క్రమం తప్పకుండా ఉదయం పూట తీసుకోవడం వల్ల శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. లావెండర్, అశ్వగంధ, కమోమిల్ వంటి హెర్బల్ టీలను తీసుకోవడం వల్ల ఆందోళన తగ్గుతుంది. ఒత్తిడినుండి ఉపశమనం కలుగుతుంది. మనసుకు ప్రశాంతత లభిస్తుంది. స్పియర్మింట్ లేదా లికోరైస్ రూట్ వంటి మూలికలతో చేసే హెర్బల్ టీను తాగడం వల్ల హార్మోన్ల అసమతుల్యత తగ్గుతుంది. ముఖ్యంగా పీఎమ్ఎస్, మెనోపాజ్ లక్షణాలతో బాధపడే మహిళలు ఉదయం పూట ఒక కప్పు హెర్బల్ టీ ను తాగడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. కాఫీ, టీలను తాగడం వల్ల ఆమ్లత్వం పెరుగుతుంది. వాటికి బదులుగా హెర్బల్ టీలను తాగడం వల్ల జీర్ణవ్యవస్థకు ఉపశమనం కలుగుతుంది. యాసిడ్ రిఫ్లెక్స్ తగ్గుతుంది. ఈ టీలను తాగడం వల్ల పేగుపూత వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. హెర్బల్ టీలు అనేక రకాలుగా మన శరీరానికి మేలు చేస్తాయి. మన శరీర అవసరా లకు తగినట్టు వీటిని తీసుకోవచ్చు. ఈ టీలను తీసుకోవడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అనేక రకాల అనారోగ్య సమస్యలు మన దరి చేరకుండా ఉంటాయి

# టీ ట్రీ ఆయిల్ మనకు ఎన్ని అద్భుతమైన ప్రయోజనాలను కలిగిస్తుందంటే..?



చర్మ సంరక్షణకు ఉపయోగించే వివిధ రకాల నూనెల్లో టీ ట్రీ ఆయిల్ కూడా ఒకటి. మెలలూకా ఆల్టర్నిఫోలియా అనే మొక్క ఆకుల నుండి తీసిన నూనెను టీ ట్రీ ఆయిల్ అంటారు. ఈ నూనెలో యాంటీ ఆక్సిడెంట్లతో పాటు యాంటీ మైక్రోబయాల్, యాంటీ ఇన్ఫ్లామేటరీ లక్షణాలు అధికంగా ఉంటాయి. శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్యంగా చర్మ సమస్యలను తొలగించి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఈ ఆయిల్ ఎంతో సహాయపడుతుంది. కీటక వికర్షణిగా కూడా ఈ నూనె పనిచేస్తుంది. టీ ట్రీ ఆయిల్ ను ఉపయోగించడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి. టీ ట్రీఆయిల్ లో యాంటీ మైక్రోబయల్ ప్రభావాన్ని కలిగి ఉండే సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఈ సమ్మేళనాలు వైరస్ కణత్వచాలను దెబ్బతీసి వాటి మరణానికి కారణమవుతాయి. కనుక ఈ ఆయిల్ ను వాడడం వల్ల చర్మంపై ఉండే సూక్ష్మజీవులు నశించి చర్మ ఇన్ఫెక్షన్ లు రాకుండా ఉంటాయి.

# ఇవి ఆరోగ్యకరమైన ఆహారాలే.. కానీ వీటిని చాలా మంది తప్పుగా తింటున్నారు..



ప్రస్తుత కాలంలో చిరుతిళ్లు, వివిధ రకాల ఆహార పదార్థాల మార్కెట్ ను పెంచుకోవడానికి వాటిని ఆరోగ్యానికి మేలు చేసేవిగా చెప్పి అమ్ముతున్నారు. వీటిలో తక్కువ క్యాలరీలు, ఎక్కువ పోషకాలు ఉంటాయని వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యప్రయోజనాలు చేకూరుతాయని చెప్పడం వల్ల ప్రజలు వాటిని కొనుగోలు చేసి ఆహారంలో భాగంగా తీసుకుంటూ ఉంటారు. అలాగే సేంద్రీయ పద్దతుల్లో తయారు చేసిన ఆహార పదార్థాలు అనగానే ఎంత ఖర్చు చేయడానికైనా వెనుకాడడం లేదు. ఆరోగ్యకరమైన ఆహారాలు అని చెప్పినప్పటికీ వీటికి తీపిని జత చేస్తూ ఉంటారు. దీంతో వాటిలో క్యాలరీలు పెరుగుతాయి. ఆహారానికి మేలు చేసేవే అయినప్పటికీ వీటిని తీసుకోవడం వల్ల శరీర బరువు పెరుగుతుంది. ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాలు అని బ్రాండ్ ఉన్నప్పటికీ వీటిలో చక్కెరలు లేవని అర్థం కాదు. అంతేకాకుండా వీటిని కల్తీ చేయవచ్చు లేదా వాటి పోషకాహార సూచికలను తప్పుగా ముద్రించవచ్చు. ఇలాంటి వాటిని తీసుకోవడం వల్ల శరీర బరువు పెరగడంతో పాటు ఆరోగ్యానికి కూడా హాని కలుగుతుంది. ఆరోగ్యకరమైన ఆహారాల పేరుతో మార్కెట్ లో లభించే కొన్ని ఆహారాల గురించి అలాగే వీటిని తీసుకోవడం వల్ల శరీర బరువు ఏవిధంగా పెరుగుతుందో వైద్యులు వివరాలను వెల్లడిస్తున్నారు.

**ప్రాసెస్ చేసిన గింజలు, విత్తనాలు..**

గింజలు, విత్తనాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అలాగే వీటిని మనం రోజుకు 25 నుండి 30 గ్రాముల మోతాదులో మాత్రమే తీసుకోవాలి. అయితే ప్రాసెస్ చేసిన గింజలు చాలా రుచిగా ఉంటాయి. దీంతో వాటిని ఎక్కువ మొత్తంలో తింటూ ఉంటారు. వీటిని అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల శరీర బరువు పెరుగుతుంది. కనుక ప్రాసెస్ చేసిన గింజలకు బదులుగా ముడి గింజలను తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్యప్రయోజనాలు కలుగుతాయి. అయితే ప్రాసెస్ చేసిన అవకాడో డిప్స్, సాస్ లల్లో ఆరోగ్యానికి హాని కలిగించే పదార్థాలు కూడా ఉంటాయి. ప్రాసెస్ చేసిన అవకాడో డిప్ లను తీసుకోవడం వల్ల క్యాలరీలు ఎక్కువై శరీర బరువు పెరుగుతుంది. కనుక అవకాడోలను నేరుగా తీసుకున్నప్పుడే మన ఆరోగ్యానికి మేలు కలుగుతుంది.

**రెడీమెడ్ స్మూతీలు..**

కూరగాయలు, పండ్లతో చేసిన రెడీమెడ్ స్మూతీలు మనకు మార్కెట్ లో లభిస్తూ ఉంటాయి. పండ్లు, కూరగాయలతో చేయడం వల్ల ఇవి ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ వీటిలో చక్కెరలు అధికంగా ఉంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడంతో పాటు క్యాలరీలు కూడా పెరుగుతాయి. కనుక తాజా పండ్లతో అప్పటికప్పుడు స్మూతీలను చేసి తీసుకోవడం మంచిది. ప్యాకెట్ లలో లభించే గ్రానోలా, కార్న్ఫ్లేక్స్ వంటి వాటికి చక్కెరను జత చేసి అమ్ముతూ ఉంటారు. ఇవి ఆరోగ్యకరమే అయినప్పటికీ చక్కెరలను జత చేయడం వల్ల క్యాలరీల శాతం పెరుగుతుంది. దీంతో వీటిని తీసుకోవడం వల్ల బరువు పెరగడంతో పాటు ఆరోగ్యానికి కూడా హాని కలుగుతుంది. కనుక వీటి ఎంపికలో జాగ్రత్త వహించడం చాలా అవసరం.

**ప్రోటీన్ బార్స్..**

ప్రోటీన్ బార్ లేదా ఎనర్జీ బార్ లను తీసుకోవడం వల్ల మన శరీరానికి కలిగే మేలు కంటే హానే ఎక్కువగా ఉంటుంది. వీటిలో చక్కెరలు అధికంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల డయాబెటిస్, ఊబకాయం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కనుక ఇంట్లోనే చక్కెరలు లేకుండా ప్రోటీన్ బార్ లను తయారు చేసుకోవడం మంచిది. సలాడ్స్ మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే వీటిలో వాడే సలాడ్ డ్రెస్సింగ్స్ వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. ఈ డ్రెస్సింగ్స్ లో కొవ్వును పెంచే పదార్థాలతో పాటు హానికరమైన పదార్థాలు కూడా ఉంటాయి. కనుక ఇంట్లోనే ఈ డ్రెస్సింగ్స్ ను తయారు చేసుకోవడం ఉత్తమం. ఆరోగ్యకరమైన ఆహారాలను ఎంపిక చేసుకునేటప్పుడు ప్యాకెట్ వెనుక ఉండే లేబుళ్లను పరిశీలించడం చాలా అవసరం. అదనంగా జోడించిన చక్కెరలు ఉండే ఆహారాలను తినకూడదు. తక్కువ క్యాలరీలు ఉన్న ఆహారాలను తీసుకోవడం మంచిదని వైద్యులు చెబుతున్నారు.

# వీటిని తిందాం.. బలంగా ఉందాం






చలికాలం వచ్చిందంటే చాలు.. వాతావరణంలో మార్పుల వల్ల మన రోగనిరోధక శక్తి నెమ్మదిస్తుంది. దీనివల్ల అలర్జీలు, చర్మం పొడిబారడం, గొంతు నొప్పి, దగ్గు వంటి సమస్యలు చుట్టుముడతాయి. ఇలాంటి సమయంలోనే శరీరంలోని అవయవాలను దృఢంగా ఉంచుకోవడం అత్యంత అవసరం. అందుకోసం చలికాలంలో తప్పనిసరిగా తీసుకోవాల్సిన 5 రకాల ఆహారాల గురించి తెలుసుకుందాం. ఆవ ఆకు కూర: ఉత్తర భారతదేశంలో 'సర్సో'గా పిలిచే ఆవాకు కూరలో పుష్కలమైన పోషకాలు ఉంటాయి. ఇందులో విటమిన్ ఎ, సి, కె ఉండటమే కాకుండా పీచు పదార్థం అధిక స్థాయిలో ఉండి జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యానికి కూడా ఇది ఎంతో మేలు చేస్తుంది. వారంలో ఐదుసార్లయినా దీన్ని భోజనంలో భాగం చేసుకుంటే మంచిది.

పచ్చి పసుపు: పసుపులో యాంటీ ఆక్సిడెంట్లు, వాపును తగ్గించే గుణాలు మెండుగా ఉంటాయి. ఇది చర్మ ఆరోగ్యానికి, రోగనిరోధక శక్తికి రక్షణ కవచంలా పనిచేస్తుంది. శరీరంలో మంటను తగ్గించడానికి అద్భుతమైన ఔషధం కూడా. ప్రతిరోజు ఉదయాన్నే గ్లాస్ నీటిలో చిటికెడు పసుపును కలుపుకొని తాగండి.

ఖర్జూరం: శరీరానికి తక్షణ శక్తిని, వెచ్చదనాన్ని అందించడంలో ఖర్జూరం సాటిలేనిది. ఇందులో ఐరన్ అధికంగా ఉండటం వల్ల రక్తహీనతను తగ్గిస్తుంది. అలాగే పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజ లవణాలు అలసటను దూరం చేసి, వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. నీరసంగా ఉన్నప్పుడు వీటిని స్నాక్స్లా తినడం వల్ల మంచి ఆరోగ్యాన్ని పొందుతారు.

ఉసిరి: విటమిన్ సి నిధిగా పిలిచే ఉసిరి చలికాలంలో వచ్చే జలుబు, ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. దాన్ని కోసిన తర్వాత కూడా అందులోని పోషకాలు త్వరగా నశించకపోవడం ఉసిరిలోని గొప్ప లక్షణం. అందుకే దీన్ని ఏ రూపంలో తీసుకున్నా పూర్తి ప్రయోజనం అందుతుంది.

నువ్వులు: చూసేందుకు చిన్నవిగా కనిపించినా నువ్వుల్లో అపారమైన ఆరోగ్య శక్తి దాగి ఉంటుంది. ఇవి శరీరంలో వేడిని పుట్టించే గుణాన్ని కలిగి ఉంటాయి. అన్ని రకాల గింజల కంటే నువ్వులలోనే క్యాల్షియం అత్యధికం ఉండటం మూలంగా ఎముకల బలానికి, కీళ్ల ఆరోగ్యానికి ఎంతో తోడ్పడుతుంది. లడ్డూలు, చికీల రూపంలో వీటిని తీసుకోవడం ఉత్తమం.



## నిర్మాతగా జనసేన కార్యదర్శి.. డిజాస్టర్ దర్శకుడితో పవన్ సినిమా

పవన్ కల్యాణ్ హీరోగా, సురేందర్ రెడ్డి దర్శకత్వంలో కొత్త సినిమాను ప్రకటించారు. జనసేన ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. తాజాగా అధికారికంగా ప్రకటించారు. ఈ మూవీలో పవన్ విభిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. వీరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందని చాలారోజుల క్రితమే ప్రకటించారు. దర్శకుడు సురేంద్ర రెడ్డి 2023లో తెరకెక్కించిన ఏజెంట్ సినిమా భారీ డిజాస్టర్‌గా నిలిచిన విషయం తెలిసిందే. ఈ మూవీ తర్వాత ఆయన మరో సినిమా ప్రకటించలేదు. అయితే, తాజాగా పవన్ కల్యాణ్‌తో సినిమా చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది. వక్కంతం వంశీ ఈ ప్రాజెక్ట్‌కు కథ అందిస్తున్నాడు. అయితే, డైరెక్టర్ సురేందర్ రెడ్డి ఇప్పటికే రవితేజకు ఈ కథను వినిపించారని సమాచారం. పలు కారణాల వల్ల షూటింగ్ వరకు చేరలేదని టాక్ వుంది. గతంలో ఆయన తెరకెక్కించిన సైరా నరసింహారెడ్డి, ఏజెంట్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టడంతో సరైన కథ కోసం సురేంద్ర రెడ్డి ప్లాన్ చేస్తుండగా వక్కంతం వంశీ చెప్పిన కథతో పవన్ వద్దకు వెళ్లడంతో ఆయన ఓకే చేసినట్లు సమాచారం. హైదరాబాద్‌లో గన్ కల్చర్ కాన్సెప్ట్‌తో ఈ మూవీ రానుందని తెలుస్తోంది. అయితే, ఇదే స్టోరీని రవితేజకు చెబితే నో అన్నారని టాక్ ఉంది. నిర్మాత రామ్ తాళ్లూరి గతంలో రవితేజతో నేల టికెట్టు, డిస్కో రాజా చిత్రాలను నిర్మించారు.

## ఓటీటీలో 'రాజ్ తరుణ్' సినిమా.. ఈ ఏడాది ఫస్ట్ సినిమా ఇదే



రాజ్ తరుణ్ నటించిన 'పాంచ్‌మినార్' సినిమా ఓటీటీలోకి వచ్చేసింది. ఈ క్రైమ్ కామెడీ థ్రిల్లర్ నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే, ఇప్పటికే అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. కానీ, తాజాగా మరో ఓటీటీలోకి ఈ మూవీ వచ్చేసింది. రామ్ కడుముల దర్శకత్వం వహించిన ఈ మూవీలో రాశీ సింగ్ హీరోయిన్ కాగా బ్రహ్మాజీ, శ్రీనివాస్ రెడ్డి ముఖ్య పాత్రలు పోషించారు. జనవరి 1 నుంచి ఆహా తెలుగు ఓటీటీలో పాంచ్ మినార్ చిత్రం స్ట్రీమింగ్ అవుతుంది. థియేటర్‌లో పెద్దగా ప్రేక్షకులను ఈ మూవీ మెప్పించలేకపోయింది. దీంతో కేవలం వారానికే అమెజాన్ ప్రైమ్‌లో మొదటగా స్ట్రీమింగ్‌కు వచ్చేసిన విషయం తెలిసిందే.. గోవిందరాజు సమర్పణలో మాధవి, ఎంఎస్ఎం రెడ్డి ఈ మూవీని నిర్మించారు. ఆహాలో ఈ ఏడాది ఫస్ట్ సినిమా ఇదే కావడం విశేషం.

**కథేంటి..?**

కిట్టు (రాజ్ తరుణ్) నిరుద్యోగి. ఉద్యోగం సంపాదించే క్రమంలో ఈజీగా డబ్బులు సంపాదించాలనుకుంటాడు. బిట్‌కాయిన్ స్కామ్ ఐదు లక్షలు పోగొట్టుకుంటాడు. ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు క్యాబ్ డ్రైవర్‌గా మారతాడు. ఒకసారి ఇద్దరు హంతకులు కిట్టు క్యాబ్ బుక్ చేసుకుని అతడి ముందే ఓ హత్య చేస్తారు. వాళ్ల ముందు చెవిటివాడిగా నటించి తప్పుకున్న కిట్టు తర్వాత ఏం చేశాడు? అదేరోజు కిట్టుకు కోట్ల రూపాయల డబ్బు ఎలా వచ్చింది? దాంతో ఏం చేశాడు? అన్నది ఓటీటీలో చూడాల్సిందే!

## అరబ్ దేశాల్లో నిషేధం, అయినా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ .. 'ధురంధర్'తో సారా అర్జున్ రేర్ ఫీట్



'ధురంధర్'డ ప్రస్తుతం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న సినిమా. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా, 'యూరి: ది సర్జికల్ స్ట్రైక్స్' ఫేమ్ ఆదిత్య ధర్ నిర్మించి తెరకెక్కించిన ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మోస్తరు అంచనాల మధ్య విడుదలైనప్పటికీ, మొదటి రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద గట్టి సందడి చేస్తూ దూసుకుపోతోంది. పాకిస్థాన్ తీవ్రవాదం, భారత్‌పై జరుగుతున్న కుట్రలను రియలిస్టిక్‌గా చూపించిన విధానం కారణంగా ఈ సినిమాపై అరబ్ దేశాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాల్లో 'ధురంధర్' విడుదలకు నిషేధం విధించారు. సినిమాలో కీలక ఘట్టాల్లో దుబాయ్ సహా గల్ఫ్ దేశాల ప్రస్తావన ఉండటమే ఈ నిషేధానికి ప్రధాన కారణమని బాలీవుడ్ వర్గాలు, ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్స్ చెబుతున్నారు. అయితే అరబ్ దేశాల్లో నిషేధం ఉన్నప్పటికీ, భారత్‌తో పాటు యూరప్, ఉత్తర అమెరికా మార్కెట్లలో ఈ సినిమా రికార్డు స్థాయిలో వసూళ్లు రాబడుతోంది. వరల్డ్ బాక్సాఫీస్ వద్ద ఇప్పటివరకు రూ.1100 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ సాధించి, ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా 'ధురంధర్' నిలిచింది. ఈ ఘన విజయం సినిమాలో నటించిన నటీనటులందరికీ ఊహించని స్థాయి పాపులారిటీని తెచ్చిపెట్టింది.ఇక ఈ చిత్రంతో ప్రత్యేకంగా వార్తల్లో నిలుస్తున్నది హీరోయిన్ సారా అర్జున్. రణ్‌వీర్ సింగ్‌కు జోడీగా నటించిన సారా ఈ సినిమాతో రేర్ ఫీట్ సాధించింది. ఆరేళ్ల వయసులోనే చైల్డ్ ఆర్టిస్ట్‌గా చియాన్ విక్రమ్ నటించిన 'దైవ తిరుమగల్' (తెలుగులో 'నాన్న') చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టిన సారా, తొలి సినిమాతోనే అవార్డులు అందుకుంది. ఇప్పటివరకు 17 సినిమాల్లో బాలనటిగా నటించిన ఆమె, మణిరత్నం తెరకెక్కించిన 'పొన్నియిన్ సెల్వన్'లో యంగ్ నందినిగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు కేవలం 20 ఏళ్ల వయసులోనే హీరోయిన్‌గా తొలి చిత్రంతో రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరిన బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకుంది సారా అర్జున్. భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత చిన్న వయసులో హీరోయిన్‌గా వెయ్యి కోట్ల సినిమా సాధించిన నటిగా ఆమె రికార్డు సృష్టించింది. సాధారణంగా ఈ ఫీట్‌ను హీరోయిన్లు 30 ఏళ్ల వయసులో సాధిస్తే, సారా మాత్రం అది కూడా తొలి సినిమాతోనే సాధించడం విశేషంగా మారింది.సారా అర్జున్ తండ్రి కూడా నటుడే కావడం మరో విశేషం. ఆమె తండ్రి రాజ్ అర్జున్, హిందీతో పాటు తెలుగులో 'డియర్ కామ్రేడ్' వంటి చిత్రాల్లో నటించారు. నట వారసత్వంతో చిన్న వయసులోనే ఇండస్ట్రీలోకి వచ్చిన సారా, ఇప్పుడు హీరోయిన్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. ఇక గుణశేఖర్ తెరకెక్కిస్తున్న 'యుఫోరియా' చిత్రంతో 2026లో తెలుగు ప్రేక్షకులను హీరోయిన్‌గా పలకరించనుంది సారా అర్జున్.

## మళ్లీ రషీద్‌కే పగ్గాలు.. అఫ్గనిస్థాన్ స్క్వాడ్‌లో ఆల్‌రౌండర్లకే పెద్దపీట!



కొత్త ఏడాది ఆరంభంలోనే క్రికెట్ అభిమానులకు పూనకాలు తెప్పించేందుకు పొట్టి ప్రపంచకప్ సిద్ధమవుతోంది. ఫిబ్రవరిలో మొదలయ్యే ఈ విశ్వ క్రీడా పోటీల కోసం అఫ్గనిస్థాన్ సెలెక్టర్లు స్క్వాడ్‌ను ఎంపిక చేశారు. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీకి ఐదుగురు ఆల్‌రౌండర్లతో పటిష్టమైన బృందాన్ని ప్రకటించారు. రషీద్ ఖాన్ కెప్టెన్‌గా 15మందితో కూడిన స్క్వాడ్‌న వరల్డ్ కప్ బరిలోకి దిగనుంది. టీ20ల్లో సంచలన విజయాలకు కేరాఫ్ అయిన అఫ్గనిస్థాన్ ఈసారి ప్రపంచకప్‌లో సత్తా చాటాలనుకుంటోంది. రెండేళ్ల క్రితం రషీద్ ఖాన్ సారథ్యంలో పాకిస్థాన్‌కు షాకిచ్చిన కాబూలీ టీమ్.. సెమీస్ వరకూ వెళ్లింది. ఈసారి అంతకుమించి అంటే ఫైనల్, అదృష్టం కలిసొస్తే తొలి ఐసీసీ టైటిల్ ఒడిసిపట్టాలని రషీద్ సేన పట్టుదలతో ఉంది. ఉపఖండంలో, ఐపీఎల్‌లో ఆడని అనుభమున్న రషీద్, నబీ, నూర్ అహ్మద్, రహ్మనుల్లా గుర్బాజ్, ఒమర్‌జాయ్ వంటి ఆల్‌రౌండర్లు అఫ్గనిస్థాన్‌కు కొండంత బలం కానున్నారు. ఫిబ్రవరిలో మొదలయ్యే పొట్టి ప్రపంచకప్ కోసం వికెట్ కీపర్లుగా రహ్మనుల్లా గుర్బాజ్, మొహమ్మద్ ఇషాక్ ఎంపికయ్యారు. బౌలింగ్ విభాగంలో మిస్టరీ స్పిన్నర్ నూర్ అహ్మద్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, ఫజల్‌హక్ ఫారూఖీ, నవీన్ ఉల్ హక్, ముజీబ్ ఉర్ రెహ్మన్ ఉన్నారు. మెగా టోర్నీ గ్రూప్ దశలో ఫిబ్రవరి 8న న్యూజిలాండ్‌ను రషీద్ సేన ఢీకొట్టనుంది.

అఫ్గనిస్థాన్ టీ20 ప్రపంచకప్ స్క్వాడ్ : రషీద్ ఖాన్(కెప్టెన్), నూర్ అహ్మద్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, సెదీకుల్లా అటల్, ఫజల్ హక్ ఫారూఖీ, నవీన్ ఉల్ హక్, మొహమ్మద్ ఇషాక్, షహీదుల్లా కమల్, మొహమ్మద్ నబీ, గుల్బదిన్ నబీ, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, ముజీబ్ ఉర్ రెహ్మన్, దార్విష్ రసూలి. ఇబ్రహీం జర్దానీ.

# బిజినెస్

## పెరుగనున్న సిగరెట్లు, బీడీ, పాన్ మసాలా ధరలు..

## ఫిబ్రవరి 1 నుంచి అమలు



**న్యూఢిల్లీ:** సిగరెట్లు, బీడీలు, పాన్ మసాలా ధరలు పెరుగనున్నాయి. వాటిపై జీఎస్టీతోపాటు అదనపు సెస్ విధించనున్నారు. ఫిబ్రవరి 1 నుంచి పెరిగిన ధరలు అమలులోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. పొగాకు ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకం, పాన్ మసాలాపై కొత్త సెస్సు విధించనున్నట్లు పేర్కొంది. కాగా, ఫిబ్రవరి 1 నుంచి పాన్ మసాలా, సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులపై 40 శాతం జీఎస్టీ విధిస్తారు. బీడీలపై 18 శాతం జీఎస్టీ ఉంటుంది. అలాగే పొగాకు, సంబంధిత ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకం కూడా విధిస్తారు. పాన్ మసాలాపై ఆరోగ్య, జాతీయ భద్రతా సెస్సు ఉంటుంది. గతంలో ఉన్న కంపన్‌సేషన్ సెస్సు స్థానంలో ఈ కొత్త సెస్సు అమలు చేస్తారు. మరోవైపు చూయింగ్ టొబాకో, జర్దా సెంటెడ్ టొబాకో, గుట్కా ప్యాకింగ్ యంత్రాలు (సామర్థ్య నిర్ధారణ, సుంకం వసూలు) నియమాలను కూడా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ బుధవారం వెల్లడిచింది. దీంతో వాటి తయారీ మెషిన్స్‌పై కూడా అదనపు పన్నులు ఉంటాయి. అయితే పాన్ మసాలా తయారీపై కొత్తగా ఆరోగ్య, జాతీయ భద్రతా సెస్, పొగాకుపై ఎక్సైజ్ సుంకాన్ని విధించడానికి అనుమతించే రెండు బిల్లులను డిసెంబర్‌లో పార్లమెంట్ ఆమోదించింది.

## కొత్త ఏడాది బిగ్ షాక్..

## భారీగా పెరిగిన గ్యాస్ సిలిండర్ ధర



కొత్త ఏడాది తొలిరోజే వినియోగదారులకు చమురు మార్కెటింగ్ కంపెనీలు బిగ్ షాక్ ఇచ్చాయి. ఇప్పటికే పెరిగిన ధరలతో అల్లాడుతున్న సామాన్యులపై మరో భారం మోపాయి. దేశవ్యాప్తంగా వాణిజ్య అవసరాలకు ఉపయోగించే సిలిండర్ ధరను భారీగా పెంచాయి. 19 కిలోల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరపై రూ.111 బాదాయి. ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబై, హైదరాబాద్ సహా అన్ని ప్రధాన మెట్రో నగరాల్లో కొత్త ధరలు నేటి నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించాయి. ప్రతి నెల 1వ తేదీన ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ధరలను సవరిస్తుంటాయి. అందులో భాగంగా ఇవాళ కూడా సవరించిన ధరలను ప్రకటించాయి. తాజా పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో ఎల్పీజీ సిలిండర్ ధర రూ.1691.50కు పెరిగింది. కోల్‌కతాలో రూ.1,795, ముంబైలో రూ.1,642.50, చెన్నైలో రూ.1,849.50కి పెరిగింది. అయితే, కాస్త ఊరటనిచ్చే విషయం ఏంటంటే.. గృహ వినియోగం కోసం ఉపయోగించే 14.2 కిలోల సిలిండర్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులూ చేయలేదు. గత కొన్ని రోజులుగా వీటి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల ధరల పెరుగుదల హోటళ్లు, రెస్టారెంట్లు, చిరు వ్యాపారులపై మరింత భారం పడనుంది.

# వొడా-ఐడియాకు భారీ ఊరట

**న్యూఢిల్లీ :** పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయి ఉనికి కోసం పోరాడుతున్న దేశీయ టెలికాం సంస్థ వొడాఫోన్-ఐడియాకు కేంద్ర ప్రభుత్వం కొత్త ఊపిరిలూదింది. బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఇక్కడ సమావేశమైన కేంద్ర క్యాబినెట్ భారీ రిలీఫ్ ప్యాకేజీని ప్రకటించింది మరి. సదరు కంపెనీకి గొప్ప ఊరటనిస్తూ సర్దుబాటు స్థూల ఆదాయ (ఏజీఆర్) బకాయిలను రూ.87,695 కోట్లకు ఫ్రీజ్ చేయాలని నిర్ణయించింది. అంతేగాక చెల్లింపులపై ఐదేండ్ల మారటోరియంను కూడా ఇచ్చింది. మారటోరియంపైనా అదనపు చెల్లింపులేవీ ఉండబోవని తెలుస్తున్నది. దీంతో పునఃమదింపునకు మార్గం సుగమమైనెట్టైంది. అలాగే ఈ బాకీల చెల్లింపులను వొడా-ఐడియా 2031-32 నుంచి మొదలు పెట్టడానికి వెసులుబాటు లభించింది. అయితే 2040-41 నాటికి అన్నింటినీ చెల్లించాల్సి ఉంటుందని కంపెనీకి కేంద్రం ఈ సందర్భంగా స్పష్టం చేసినట్టు సమాచారం. కాగా, వొడాఫోన్-ఐడియాలో కేంద్రానికి 48.9 శాతం వాటా ఉన్నది. ఈ సంస్థకు ప్రస్తుతం దేశవ్యాప్తంగా 20 కోట్ల కస్టమర్లున్నారు.

### 11% నష్టాల్లో కంపెనీ షేర్లు

వొడాఫోన్-ఐడియా షేర్లు బుధవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో భారీగా నష్టపోయాయి. అయితే కంపెనీకి కేంద్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చినా.. మదుపరులు ఆశించిన స్థాయిలో లేకపోవడమే ఇందుకు కారణమని విశ్లేషిస్తున్నారు. బీఎస్ఈలో షేర్ విలువ 10.85 శాతం, ఎన్ఎస్ఈలో 10.77 శాతం పతనమై రూ.10.76వద్ద ముగిసింది.




## ఒక్క యాప్: రైల్లో పోయిన ఐప్యాడ్ దొరికిందిలా..



రైల్లో ప్రయాణించేటప్పుడు.. కొన్ని సందర్భాల్లో విలువైన వస్తువులు, ఎలక్ట్రానిక్స్ ఇతరత్రా మరిచిపోయే అవకాశం ఉంది. వాటిని తిరిగి పొందటం ఒకప్పుడు కష్టంగా ఉండేది. అయితే ఇప్పుడున్న టెక్నాలజీకి అదేం పెద్ద కష్టమేమీ కాదు. ఇలాంటి సంఘటన ఇటీవల వెలుగులోకి వచ్చింది. డిసెంబర్ 27న దక్షిణ్ ఎక్స్‌ప్రెస్‌లో భోపాల్‌కు వెళుతున్నప్పుడు తన ఐప్యాడ్‌ను మర్చిపోయానని ఎక్స్ యూజర్ 'దియా' వెల్లడించారు. ట్రైన్ దిగిన ఒక గంట తరువాత మరిచిపోయిన విషయం గ్రహించి, చాలా బాధపడినట్లు ఆమె వెల్లడించారు. రైల్లో మరిచిపోయిన తన ఐప్యాడ్ తిరిగిపొందటానికి.. రైల్వే హెల్ప్‌లైన్ (ట139)కు కాల్ చేసి, యాప్ ద్వారా ఫిర్యాదు చేసింది. దీనికి స్పందించిన సిబ్బంది.. ట్రైన్ వివరాలు, కోచ్ నెంబర్ ఆధారంగా ఆమె ఐప్యాడ్ గుర్తించారు. ఆ తరువాత ఆమెకు కాల్ చేసి దానిని అప్పగించారు. ఈ విషయాన్ని దియా తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. ఐప్యాడ్ తిరిగి పొందటంతో దియా చాలా సంతోషించింది. సిబ్బందికి కృతజ్ఞత చెబుతూ.. మరో ట్వీట్ చేశారు. దీనిపై నెటిజన్లు స్పందిస్తూ.. తమకు ఎదురైన సంఘటనల గురించి కూడా వెల్లడించారు.

## 6 నెలల్లో రూ. 660 కోట్లు కాపాడింది..



ఆన్‌లైన్ ఆర్థిక మోసాలను అరికట్టేందుకు ఉద్దేశించిన డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫాంలో 1,000కి పైగా బ్యాంకులు, థర్డ్ పార్టీ యాప్‌లు, పేమెంట్ టెక్నాలజీ సంస్థలు చేరినట్లు టెలికం శాఖ (డాట్) వెల్లడించింది. అవి అమలు చేస్తున్న ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్లతో (ఎఫ్ఆర్ఐ) బ్యాంకింగ్ వ్యవస్థలో కేవలం ఆరు నెలల వ్యవధిలోనే ఏకంగా రూ. 660 కోట్ల ఆర్థిక నష్టాలను నివారించడం సాధ్యపడిందని పేర్కొంది. ఎఫ్ఆర్ఐ అమలుపై అవగాహన పెంచేందుకు సంబంధిత వర్గాల కోసం ప్రత్యేక సెషన్లను నిర్వహిస్తున్నట్లు వివరించింది. ఇప్పటివరకు 16 సెషన్లను నిర్వహించినట్లు డాట్ తెలిపింది. దేశీయంగా సైబర్‌నేరాల తీరుతెన్నులు నాటకీయంగా మారిపోయాయని పేర్కొంది. మోసగాళ్లు చట్టబద్ధమైన టెలికం మార్గాల కళ్లు గప్పి, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌ల్లాంటి అధునాతన నేరాలకు పాల్పడుతున్నారని వివరించింది. ఇలాంటి నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు సంచార్ సాథీ ప్లాట్‌ఫాం ద్వారా ప్రజల భాగస్వామ్యం కూడా పెరగడం తోడ్పడుతోందని డాట్ తెలిపింది. ఈ పోర్టల్, మొబైల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించింది.

# స్పోర్ట్స్

# వన్డే జట్టు 2025 కెప్టెన్‌గా రోహిత్..

# టాపార్డర్ బ్యాటర్లుగా కోహ్లీ, రూట్!




వన్డేల్లో వీరకొట్టుడుతో అభిమానులను అలరిస్తున్న భారత క్రికెటర్లు రోహిత్ శర్మ విరాట్ కోహ్లీ 'ఈఎస్పీఎన్ వన్డే జట్టు 20252కు ఎంపికయ్యారు. నిరుడు టీమిండియాకు ఛాంపియన్స్ ట్రోఫీ అందించిన హిట్‌మ్యాన్‌కు కెప్టెన్సీ దక్కగా.. దక్షిణాఫ్రికాపై శతకాలతో రెచ్చిపోయిన కోహ్లీ బ్యాటింగ్ ఆర్డర్లో మూడో స్థానం కాపాడుకున్నాడు. 2025లో వన్డేల్లో అద్భుతంగా రాణించిన 11 మందితో గురువారం ఈఎస్పీఎన్ జట్టును ప్రకటించింది. అందులో భారత్ నుంచి రో-కోకు మాత్రమే చోటు దక్కింది. వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్ లక్ష్యంగా చెలరేగిపోతున్న భారత సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ఈఎస్పీఎయన్ జట్టులో చోటు సంపాదించారు. కెప్టెన్, ఓపెనర్‌గా రోహిత్ ఎంపికవ్వగా.. అతడికి జోడీగా దక్షిణాఫ్రికా కుర్రాడు మాథ్యూ బ్రీట్జ్‌ను తీసుకున్నారు. మూడో స్థానంలో కోహ్లీ, నాలుగో స్థానానికి జో రూట్ సెలెక్ట్ అయ్యారు. నిరుడు సెంచరీలతో రెచ్చిపోయిన విండీస్ కెప్టెన్ షాయ్ హోప్ వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు. న్యూజిలాండ్ క్రికెటర్ గ్లెన్ ఫిలిప్స్ స్పిన్ ఆల్‌రౌండర్‌గా చోటు దక్కించుకున్నాడు. మిచెల్ శాంట్నర్, హ్యాట్ హెన్రీ(న్యూజిలాండ్) బౌలింగ్ యూనిట్‌లో నిలిచారు. ఇంగ్లండ్ స్టార్లు ఆదిల్ రషీద్ స్పిన్నర్‌గా, జోఫ్రా ఆర్చర్, జైడెన్ సీల్స్(వెస్టిండీస్) పేస్ బౌలర్లుగా వన్డే జట్టు ఆఫ్ ది ఇయర్ 2025కు ఎంపికయ్యారు.

**వన్డే జట్టు ఆఫ్ ది ఇయర్ 2025**

రోహిత్ శర్మ(కెప్టెన్), మాథ్యూ బ్రీట్జ్, విరాట్ కోహ్లీ, జో రూట్, షాయ్ హోప్(వికెట్ కీపర్), గ్లెన్ ఫిలిప్స్, మిచెల్ శాంట్నర్, ఆదిల్ రషీద్, జోఫ్రా ఆర్చర్, మ్యాట్ హెన్రీ, జైడెన్ సీల్స్.

మహిళల వన్డే జట్టు 2025లో ఏకంగా నలుగురు భారత క్రికెటర్లు ఉన్నారు. వన్డే వరల్డ్‌కప్‌లో చెలరేగి ఆడిన స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ, రీచా ఘోష్‌లు తుది జట్టులో నిలిచారు. సంచలన ఇన్నింగ్స్‌లతో దక్షిణాఫ్రికాను ఫైనల్ చేర్చిన లారా వొల్వార్డ్ ఈ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికైంది.

**మహిళల వన్డే జట్టు2025**

స్మృతి మంధాన, లారా వొల్వార్డ్(కెప్టెన్), జెమీమా రోడ్రిగ్స్, మరినే కాప్, అష్ గార్డ్‌నర్, దీప్తి శర్మ, రీచా ఘోష్(వికెట్ కీపర్), నడినే డీక్లెర్క్, ఫాతిమా సనా, అలనా కింగ్, సోఫీ ఎకిల్‌స్టోన్.

## మళ్లీ రషీద్‌కే పగ్గాలు..

## అఫ్గనిస్థాన్ స్క్వాడ్‌లో ఆల్‌రౌండర్లకే పెద్దపీట..!



కొత్త ఏడాది ఆరంభంలోనే క్రికెట్ అభిమానులకు పూనకాలు తెప్పించేందుకు పొట్టి ప్రపంచకప్ సిద్ధమవుతోంది. ఫిబ్రవరిలో మొదలయ్యే ఈ విశ్వ క్రీడా పోటీల కోసం అఫ్గనిస్థాన్ సెలెక్టర్లు స్క్వాడ్‌ను ఎంపిక చేశారు. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీకి ఐదుగురు ఆల్‌రౌండర్లతో పటిష్టమైన బృందాన్ని ప్రకటించారు. రషీద్ ఖాన్ కెప్టెన్‌గా 15మందితో కూడిన స్క్వాడ్‌న వరల్డ్ కప్ బరిలోకి దిగనుంది. టీ20ల్లో సంచలన విజయాలకు కేరాఫ్ అయిన అఫ్గనిస్థాన్ ఈసారి ప్రపంచకప్‌లో సత్తా చాటాలనుకుంటోంది. రెండేళ్ల క్రితం రషీద్ ఖాన్ సారథ్యంలో పాకిస్థాన్‌కు షాకిచ్చిన కాబూలీ టీమ్.. సెమీస్ వరకూ వెళ్లింది. ఈసారి అంతకుమించి అంటే ఫైనల్, అదృష్టం కలిసొస్తే తొలి ఐసీసీ టైటిల్ ఒడిసిపట్టాలని రషీద్ సేన పట్టుదలతో ఉంది. ఉపఖండంలో, ఐపీఎల్‌లో ఆడని అనుభమున్న రషీద్, నబీ, నూర్ అహ్మద్, రహ్మనుల్లా గుర్బాజ్, ఒమర్‌జాయ్ వంటి ఆల్‌రౌండర్లు అఫ్గనిస్థాన్‌కు కొండంత బలం కానున్నారు.

ఫిబ్రవరిలో మొదలయ్యే పొట్టి ప్రపంచకప్ కోసం వికెట్ కీపర్లుగా రహ్మనుల్లా గుర్బాజ్, మొహమ్మద్ ఇషాక్ ఎంపికయ్యారు. బౌలింగ్ విభాగంలో మిస్టరీ స్పిన్నర్ నూర్ అహ్మద్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, ఫజల్‌హక్ ఫారూఖీ, నవీన్ ఉల్ హక్, ముజీబ్ ఉర్ రెహ్మాన్ ఉన్నారు.

## సిడ్నీ టెస్టులో ఖవాజా..

## ఆస్ట్రేలియా స్క్వాడ్ ఇదే!




యాషెస్ సిరీస్‌ను గెలుపొందిన ఆస్ట్రేలియా నామమాత్రమైన ఐదో మ్యాచ్‌లో విజయంపై కన్నేసింది. మెల్‌బోర్న్‌లో ఇంగ్లండ్ షాకివ్వడంతో క్లీన్‌స్వీప్ అవకాశాన్ని చేజార్చుకున్న ఆతిథ్య జట్టు 4-1తో సిరీస్‌ను ముగించాలనుకుంటోంది. సిడ్నీ టెస్టు (రాఎంఅవఎ ంవర్)లో ఇంగ్లండ్‌ను దెబ్బకొట్టాలనే ఉద్దేశంతో కొత్త ఏడాది మొదటి రోజే కంగారూ ఆటగాళ్లు నెట్స్‌లో చెమటోడ్చారు. ఆనవాయితీకి విరుద్ధంగా ఈసారి మ్యాచ్‌కు మూడు రోజుల ముందే క్రికెట్ ఆస్ట్రేలియా తమ స్క్వాడ్‌ను ప్రకటించింది. అయితే.. స్టీవ్ స్మిత్ సారథిగా 15 మందితో కూడిన బృందంలో ఏ మార్పులు చేయలేదని ఆ దేశ బోర్డు వెల్లడించింది. స్వదేశంలో జరుగుతున్న యాషెస్ సిరీస్‌లో హ్యాట్రిక్ విజయాల తర్వాత తొలి ఓటమి ఎదురైంది ఆస్ట్రేలియాకు. పెర్త్, బ్రిస్బేన్, అడిలైడ్‌లో ఇంగ్లండ్‌ను చిత్తుగా ఓడించిన ఆసీస్.. మెల్‌బోర్న్‌లో మాత్రం తడబడింది. క్రిస్మస్ తెల్లారి జరిగిన బాక్సింగ్ డే టెస్టులో జోష్ టంగ్ విజృంభణతో కంగారూ బ్యాటర్లు తోకముడించారు. దాంతోడ 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైన స్టీవ్ స్మిత్ బృందం సిడ్నీలో పంజా విసరాలనుకుంటోంది. సిరీస్‌లో ఆఖరిదైన ఈ టెస్టులో చెలరేగి 4-1తో ట్రోఫీ అందుకోవాలని ఆతిథ్య జట్టు భావిస్తోంది. ఓపెనర్ నుంచి మిడిలార్డర్‌కు పడిపోయిన ఉస్మాన్ ఖవాజా సిడ్నీ టెస్టు తర్వాత వీడ్కోలు పలుకుతాడనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇంగ్లండ్ విషయానికొస్తే.. .. 14 ఏళ్ల తర్వాత మెల్‌బోర్న్‌లో విజయంతో సిరీస్‌లో బోణీ చేసింది. కుర్రాళ్లు జాకబ్ బెథెల్, బ్రైడన్ కార్సే, జోష్ టంగ్ రాణించడంతో ఆస్ట్రేలియాకు చెక్ పెట్టిన ఇంగ్లండ్ .. సిడ్నీలోనూ గెలుపుపై ధీమాగా ఉంది. జనవరి 4న సిడ్నీ మైదానంలో ఇరుజట్ల మధ్య చివరి టెస్టు జరుగనుంది.

**ఆస్ట్రేలియా స్క్వాడ్**

స్టీవ్ స్మిత్(కెప్టెన్), ట్రావిస్ హెడ్, బ్యూ వెబ్‌స్టర్, మార్నస్ లబూషేన్, అలెక్స్ క్యారీ(వికెట్ కీపర్), బ్రెండన్ డగెట్, కామెరూన్ గ్రీన్, జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖవాజా, టాడ్ మర్ఫీ, మైఖేల్ నెసెర్, జై రిచర్డ్‌సన్, మిచెల్ స్టార్క్, స్కాట్ బొలాండ్.

AKSHARA SAAVAL PRINTED PUBLISHED EDITED AND OWNED BY BADAVATH BALAJI PRINTED AT H.NO.-1-9-1296/5/B/A/1, NEW SHAYAMPET, KAZIPET MANDAL, HANUMAKONDA, TELANGANA-506001,EDITOR B.BALAJI CELL:8096677136 H.NO.-45/12/151, INDIRA NAGAR, MANDAL GEESUGONDA, WARANGAL TELANGANA-506013_ **RNI** :TEL TEL / 2023/ 84132